


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com


అనంతపురం
శ్రీ సత్యసాయి

గురువారం, 18 డిసెంబర్ 2025

పేజీలు 16


పాఠశాల సమయంలో ఇక్కడ పదో తరగతి పాఠాలు వింటుంటే.. అక్కడ హాజరు ఎలా వేస్తున్నారో..? ఇన్స్పైర్ అకాడమీ ముసుగులో జరుగుతున్న ఎడ్యుకేషన్ క్రైమ్.. ఫీజుల వసూళ్లలో మరింతగా దగా.. ఏయే ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు హాజరు అమ్ముతున్నాయో.. ఆధారాలతో పాఠకుల ముందుకు తీసుకొస్తాం.

విద్యాశాఖ అధికారులు దృష్టి సారిస్తే అమ్మ ఒడి వంటి ప్రతిష్టాత్మక పథకానికి తూట్లు పొడుస్తూ అడ్డదారిలో హాజరు అమ్ముతున్న ఆ పాఠశాలలపై కఠిన చర్యలు తప్పవని అంటున్నారు విద్యావేత్తలు.



అనంతపురం విద్య మేజర్ న్యూస్

విద్యను అంగడి సరుకుగా మార్చిన ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు మించి అనంత నగరం గుల్జార్ పేట్ లోని ఇన్స్పైర్ అకాడమీ నడుపుతున్న వ్యవహారం ముక్కున వేలేసుకునేలా చేస్తోంది. ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ట్యూషన్లు చెబుతామని బోర్డు వేసుకున్న ఇన్స్పైర్ ట్యుటోరియల్స్ నిర్వాహకుడు.. తల్లిదండ్రుల ఆశలు.. విద్యార్థుల కలల రూపంలో డబ్బు రుచి మరిగి ట్యుటోరియల్స్ బోర్డు ను కాస్త అకాడమీగా మార్చి వేశాడు. అంతే ఇంకేముంది.. ఇదే గుల్జారిపేటలో ఇంతకుముందు ఉన్న విశ్వంబర వంటి అకాడమీ నుంచి స్ఫూర్తి పొందాడో ఏమో కానీ..

# ఎడ్యుకేషన్‌లో ఇన్స్పైర్ క్రైమ్..




ఫీజుల వసూళ్లలో మరింత దగా..

హాజరు ఒకచోట.. పాఠాలు మరోచోట...

అకాడమీ ముసుగులో వ్యవహారం..

విద్యాశాఖ అధికారులు దృష్టి సారిస్తే..
హాజరు అమ్ముతున్న ఆ పాఠశాలల పై కఠిన చర్యలు

4లో



## తెలివి తెల్లారినట్టే ఉంది..

- కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి మూల్యం ఎవరు చెల్లించాలి...
- కొత్తూరు అమ్మవారి శాల వద్ద డ్రైనేజీ నిర్మాణం..
- సమస్య పరిష్కారం కాకపోగా మరింత జటిలం.. వాపోతున్న స్థానికులు..

**అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్:** అనంత నగరంలో చిన్నపాటి చినుకులకే మడుగును తలపించే ప్రాంతాలు ఏవైనా ఉన్నాయా అంటే మొదటి వరుసలో నిలిచేది కొత్తూరు అమ్మవారి శాల ప్రాంతం. కొన్ని సంవత్సరాలకు పైగా ఇక్కడ ఈ సమస్య ఉంది. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం ఒక కారణమైతే.. క్లాక్ టవర్ రహదారిని కలిపే లింక్ ఇక్కడ మరో ప్రధాన కారణం. మరి ఇలాంటి ప్రాంతంలో సైడ్ కాలవ నిర్మాణం ఇంజనీర్ల ప్రతిభకు.. కాంట్రాక్టర్ల నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తుందనడంలో సందేహమే లేదు. అయితే ఇక్కడ వారి తెలివితేటలు తెల్లారినట్టే కనిపిస్తున్నాయి. మరింత లోతుగా డ్రైనేజీ నిర్మాణం చేసి ఉంటే ప్రస్తుతం ఉన్న రహదారికి సమానంగా ఉండేదేమో.. అలా కాకుండా ఎత్తులో నిర్మించడం వల్ల సమస్య మరింత జటిలం

4లో



# రక్ష రక్ష..

- నకిలీ గాళ్ళ భారమంతా సుబ్బయ్య పైనే!?
- ఓ మూడు గంటల పాటు ఆ ఇద్దరి విద్యార్హత పత్రాలు పరిశీలన
- కలెక్టర్ కు లేనిది ఉన్నట్లుగా చెప్పాలంటూ విన్నపాలు
- జిల్లా అధికారులపై రాజకీయ వత్తిళ్లకు కసరత్తులు
- ఇంటి దొంగలను తప్పిస్తారా? శిక్షిస్తారా ?
- జిల్లా కలెక్టర్ ఆదేశాలను తుస్సు మనిపించే ముమ్మర ప్రయత్నాలు

దొర దొరే. దొంగ దొంగే. దొరకు దొంగకు చాలా తేడా ఉంటుంది. దొర తప్పు చేయకుండా మీసం మెలేస్తూ ప్రశాంతంగా జీవిస్తాడు. దొంగ చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు కహానీలు చెబుతూ కాలం వెళ్ళబుచ్చి ఆఖరికి కటకటాల పాలవుతాడు.

4లో

## అంతా కలిసి పనిచేస్తే అద్భుతాలు సృష్టించవచ్చు

- నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్న లక్ష్యం
- ప్రజలకు మంచి చేస్తున్న కార్యక్రమాలు, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలదే
- కదిరిలో ప్రతిపక్షానిది టూరిస్టు రాజకీయం
- సింహం సింగిల్‌గా వస్తుందంటారు.. జగన్ ఎక్కడికి వెళ్లినా గుంపునేసుకొని వెళ్తారు
- కదిరి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట



**కదిరి, మేజర్‌న్యూస్ :** గ్రామ,వార్డు, బూత్, మండల స్థాయిల్లో కార్యకర్తలు, నాయకులు మీటింగ్‌లుపెట్టుకొని, ప్రభుత్వం చేస్తున్న మంచిని,పథకాలను ప్రజలకు వివరించడం చేస్తే.. న్యూట్రల్‌గా ఉన్న వ్యక్తులు కూడా పార్టీ వైపు మొగ్గుచూపుతారని, తద్వారా మనమంతా అద్భుతాలు సృష్టించవచ్చని కార్యకర్తలు, నాయకులకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సూచించారు. బుధవారం పట్టణ సమీపంలోని మదనపల్లి రోడ్డులో ఉన్న పీవీఆర్ పంక్షన్ హాల్ నందు కదిరి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశం ప్రారంభ సమయంలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ ఈ 18 నెలల కాలంలో నియోజకవర్గ ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచనతో నిబద్ధతతో ఉన్నట్లు తెలిపారు. మంచి చేయాలన్న ఆలోచన ఉన్నవారికి కోపం ఉండదని, ప్రజలకు మంచే చేస్తారని కృతజ్ఞతతభావంఉంటారన్నారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితులకు శిక్ష పడాలన్న సునీతమ్మ నిరంతరం పోరాటం పటిమను చూపుతున్నారన్నారు. జగన్మోహన్‌రెడ్డి సీబీఐ కోర్టుకు వెళ్తే.. గుంపును వేసుకొని వెళ్తారని, కానీ నేను కూడా సీబీఐ కోర్టుకు వెళ్లానని, ఇందులో ఎవరు ధైర్యవంతులో మీరే చెప్పాలన్నారు. వైసీపీ వారు సింహం సింగిల్‌గా వస్తుంది అంటారని.. ఎక్కడికెళ్లినా గుంపును వేసుకొని వెళ్లేవారని ఏమనాలని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం ముస్లిం సోదరులు సంక్షేమానికి చేసింది శూన్యమని, కానీ ముస్లిం సోదరులకు కూటమి ప్రభుత్వంచేస్తున్న మంచిని వివరించి, వారి ఆలోచనలు మార్పు తీసుకురావాలని కార్యకర్తలకు సూచించారు. గత ప్రభుత్వం ఇమాం, మౌజన్లకు సంబందించి వేతనాలు పెండింగ్ పెట్టారని, కానీ మన ప్రభుత్వం, తాను వారికి వేతనాలు మంజూరు చేయించామన్నారు. ఇలా మనం చేస్తున్న మంచి ప్రజలకు వివరించడంలో మీరెందుకు ఆలసత్వం ప్రదర్శిస్తున్నారని కార్యకర్తలకు ప్రశ్నించారు. భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో రూ. 4వేలు ఫించన్ ఇవ్వలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు

3లో

## నూతన ఎంపీపీకి ఘన సన్మానం



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండల ప్రజాపరిషత్ నూతన ఎంపీపీగా ఎంపికైన నాగరత్నమును వైఎస్ఆర్పిపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ సీపీ నాయకులు మాట్లాడుతూ దర్గా హొన్నూర్ గ్రామానికి చెందిన నాగరత్నమ్మ ఎంపీపీ కావడం తమకు సంతోషంగా ఉందన్నారు. తమ గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామాంజనేయులు, ఎంపీటీసీ రామకృష్ణ, వైస్ ఎంపీపీ రమేష్, ఎంపీటీసీ వెంకటేష్, యువజన విభాగం అధ్యక్షుడు బడిగే వస్నూరు స్వామి, పరమేష్, కోటిరెడ్డి, బసవరాజు, వైఎస్ఆర్పిపి నాయకులు ఆనంద్ రెడ్డి వన్నెన్, రామంజి, వైఎస్ఆర్పిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత కోసం ప్రణాళిక

**యంఈఓ వి శ్రీధర్**



శెట్టూరు, మేజర్ న్యూస్ : మండలంలోని శెట్టూరు గ్రామంలో 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల కోసం 100 రోజుల ప్రణాళికలో భాగంగా శెట్టూరు ఉన్నత పాఠశాల విద్యార్థులను మండల విద్యాధికారి శ్రీధర్ పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులకు అన్ని సబ్జెక్ట్ లకు ప్రత్యేక మెటీరియల్ ను ప్రభుత్వం సరఫరా చేయడం జరిగింది. వీటిని మండలంలోని 12 ఉన్నత పాఠశాలలకు పంపిణీ చేయడం జరిగిందని, ఉపాధ్యాయులు వాటిని ఉపయోగించి విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని, మండల విద్యాధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫిరోజ్ ఖాన్, రామశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

**తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి-పిజిఎఫ్ అసోసియేట్ నరేంద్ర**



శెట్టూరు, మేజర్ న్యూస్ : ప్రకృతి వ్యవసాయం ద్వారా అధిక దిగుబడులు సాధించాలని, దీని ద్వారా పంట పెట్టుబడి ఖర్చులు తగ్గించి అధిక దిగుబడులు పొందవచ్చు. దీనిలో భాగంగా విత్తన శుద్ధి బీజామృతంతో చేయటం, అలాగే పంటలకు మేర, ఎర, మిశ్రమ, అంతర మరియు రక్షణ పంటలు సాగు చేయటం ద్వారా పురుగుల, తెగుళ్ళు ఉధృతి తగ్గుతుంది. అలాగే జీవామృతం ఘన జీవామృతం 15 రోజులకు ఒకసారి వాడటం వల్ల భూమిలో సేంద్రియ కర్బనం పెరుగుతుందని ప్రకృతి వ్యవసాయంలో అధిక దిగుబడి సాధించాలని పురుగుమందులు లేని వ్యవసాయాన్ని రైతులందరూ చేయాలని సూచించారు. రైతులు పెట్టుబడి భారం తగ్గించుకొని సేంద్రీయ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని ముఖ్యంగా ప్రతి ఒక్క రైతు నేల సారవంతం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## పంచాయతీ భవనాలను తనిఖీ చేసిన డిఈ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని నక్కలపల్లి, రమనేపల్లి, ఆవులన్న గ్రామాల్లో కొత్తగా నిర్మిస్తున్న పంచాయతీ భవనాలను ఉరవకొండ పంచాయతీరాజ్ డివిజనల్ ఇంజనీర్ మహమ్మద్ రసూల్ బుధవారం పరిశీలించారు. అనంతరం డిఈ మాట్లాడుతూ మండలంలోని కొత్తగా నిర్మిస్తున్న పంచాయతీ కార్యాలయ భవనాలకు ప్రభుత్వం 32లక్ష రూపాయలు మంజూరు చేసిందని, భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ పరుశురాం తదితరులు ఉన్నారు.

# బాల్య వివాహాల నియంత్రణ మనందరి బాధ్యత

**మహిళా శిశు సంక్షేమ శాఖ మిషన్ కోఆర్డినేటర్ డాక్టర్ బిఎన్ శ్రీదేవి**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : బాల్య వివాహాలను నియంత్రించడం మనందరి బాధ్యత అని, అనంతను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడమే మన అందరి లక్ష్యమని మహిళా శిశు సంక్షేమ శాఖ మిషన్ కోఆర్డినేటర్ డాక్టర్ బి. ఎం శ్రీదేవి తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ( సెంట్రల్ ) ఉన్నత పాఠశాలలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా బాలికలకు బాలికల రక్షణ, విద్య, చట్టపరమైన అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల్యవివాహాలు ఒకే కుటుంబానికే కాదు సమాజానికే నష్టం కలిగించే సామాజిక అంశమని పేర్కొన్నారు. బాల్య వివాహాలు జరగకుండా సకాలంలో నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. బాలికలకు మనం భరోసా ఇవ్వగలిగితే వారు ఎంతటి క్లిష్టమైన లక్ష్యాన్నైనా సునాయసంగా చేరుకోగలరని గుర్తు చేశారు. మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా బాల్య వివాహ నిర్మూలనకు వందరోజుల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణలో భాగంగా ప్రతి బాలిక చట్టాలు, రక్షణ వ్యవస్థలు, హక్కులపై చైతన్యం పెంచడమే మిషన్ వాత్సల్య ఉద్దేశమన్నారు. బాలవివాహాలను నిర్మూలించాలంటే ముందు బాలికల అవగాహనతో ముందుకు రావాలన్నారు. మీరు సురక్షితంగా ఉండడం మాత్రమే కాదు, నీ చుట్టూ ఉన్న వారిని కూడా రక్షించగలిగే శక్తి మీలో ఉండాలని తెలిపారు. బాలల భవిష్యత్తు ప్రమాదంలో పడకుండా పాఠశాలలు, ఐసిడిఎస్ కేంద్రాలు, పోలీసు శాఖ, గ్రామ వార్డు సచివాలయాలు, పరస్పర సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. బాల్యవివాహాల వలన జరిగే అనర్థాలు, చెడు స్పర్శ, మంచి స్పర్శ పై బాలికలకు అవగాహన కల్పించారు. బాలికలు ఆన్లైన్ గేమ్స్, ప్రమాదకర సోషల్ మీడియా కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. ఎలాంటి వేధింపులు ఎదురైనా తక్షణమే 112, 100, 1098 నంబర్లకు కాల్ చేస్తే, పోలీస్ శాఖ వెంటనే స్పందిస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అపర్ణ, సూపర్వైజర్ రాజేశ్వరి, బోధనా సిబ్బంది, అంగన్వాడి కార్యకర్త ధనలక్ష్మి, సావిత్రి జ్యోతి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో 100-శాతం ఉత్తీర్ణత లక్ష్యం

**-వంద రోజుల కార్యక్రమం అమలుపాల్గొన్న స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వందరోజుల ప్రణాళిక అమలులో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బెలుగుప్పను మండల అభివృద్ధి అధికారి లక్ష్మీనారాయణ, మండల విద్యాశాఖ అధికారి హరికృష్ణ పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రణాళిక ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ వందరోజుల ప్రణాళిక కార్యక్రమంలో ముఖ్య అంశాల గురించి తెలుసుకొని, పదవ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని, బెలుగుప్ప ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో మొదటి స్థానం వచ్చిన విద్యార్థులకు రూ.2000లు ప్రోత్సాహక బహుమతిని ఇస్తానని హామీ ఇవ్వడం జరిగినది. తర్వాత ఉపాధ్యాయులతో జరిగిన సమావేశంలో 100 రోజుల కార్యక్రమాన్ని అమలు పరుస్తున్నందుకు ఉపాధ్యాయులను అభినందిస్తూ, విద్యార్థులు అందరూ 100శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఎంఈఓ మాట్లాడుతూ రౌండ్ పరీక్షలలో ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉందని దాన్ని మెరుగుపరుచుకుని పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణ సాధించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకట ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## రెవెన్యూ అధికారులతో ఆర్డీవో ప్రత్యేక సమావేశం



యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం తహసిల్దార్ కార్యాలయం నందు బుధవారం గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాస్ రెవెన్యూ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పీజీ ఆర్ఎస్ అర్జీలపై ప్రత్యేకంగా మాట్లాడారు. కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు మరియు గ్రామ సర్వేయర్ లతో సమావేశం నిర్వహించి పీజీఆర్ఎస్ అర్జీలపై క్షుణ్ణంగా విచారణ జారీపీ నివేదికలు సమర్పించవలేనని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రతాపరెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, గ్రామ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### రాయల చెరువులో

## రెండు కొండచిలువలు పట్టివేత



యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రాయలచెరువు గ్రామం గుత్తి – తాడపత్రి జాతీయ రహదారి సమీపము పైపుల దుకాణం భాస్కర్ నాయుడు గోడౌన్ వద్ద బుధవారం రెండు కొండచిలువ పాములు ఉన్నాయని సమాచారం అందడంతో అటవీశాఖ అధికారులు హుటాహుటిన తరలివచ్చారు. గోడౌన్ సమీపము నందు ముళ్ల పొదలు తొలగిస్తూ ఉండగా గమనించిన కూలీలు తమ యజమానికి సమాచారం చేరవేయడం, అడవి శాఖ అధికారులు రావడం వెనువెంటనే జరిగాయి. అటవీ శాఖ అధికారి నారపరెడ్డి సిబ్బంది చంద్రశేఖర్, ప్రవీణ్ కుమార్ సహకారంతో రెస్క్యూ టీం లీడర్ నాగ సురేష్ కుమార్ సహాయకులు ఓబుల రాజు, సుబ్బరాయుడు ఆధ్వర్యంలో వాటిని పట్టుకున్నారు. అనంతరం వాటిని అడవిలో వదలనున్నట్లు వారు తెలిపారు. ఈ పాములను చూచుటకు ప్రజలు తండోపతండాలుగా తరలిరావడం విశేషం.

### బెలుగుప్పలో విరుపాక్షి స్వామి

## ఆరాధనోత్సవం




బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని ఎర్రగుడి రోడ్ లో ఉన్న స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆవరణంలో వెలిసిన శ్రీ విరుపాక్షి స్వామి ఆరాధన ఉత్సవము వైభవంగా నిర్వహించారు. అనంతరం పీఠాధిపతి ఈశ్వర్ రెడ్డి స్వామి మాట్లాడుతూ విరుపాక్షి స్వామి ఐదవ ఆరాధన కార్యక్రమంలో భాగంగా అలంకరించిన ట్రాక్టర్లు లో స్వామివారి చిత్రపటాన్ని ఉంచి శిష్య బృందం భజన పాటలు పాడుకుంటూ పురవీధుల గుండా ఊరేగించడం జరిగిందన్నారు. సనాతన హిందూ ధర్మాన్ని పాటించండి అని, సనాతన హైందవ ధర్మాన్ని ప్రతి ఒక్క హిందువు పాటించాలని, దైవభక్తి దేశభక్తి అని స్వామి తెలిపారు. "సనాతన హిందూ ధర్మాన్ని పాటించండి" ఫ్లెక్సీ ద్వారా ఊరేగింపులో తెలిపారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### తాడిపత్రి మండల వాసి

## నరేష్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరణ..!

**తెలంగాణ రాష్ట్రం, ఏపీ రాష్ట్ర నిర్వహించిన ఎస్సై పోటీలలో రెండు రాష్ట్రాల్లో ఎస్సైగా ఎంపిక**




తాడిపత్రి, మేజర్ న్యూస్:తాడిపత్రి మండలంలోని ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన నరేష్ సబ్ ఇన్స్పెక్టర్ గా కర్నూలు జిల్లా తుగ్గలి మండలంలో బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. 2022 వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం చేపట్టిన ఎస్సై ఫలితాలలో ఎంపిక అవ్వడమే కాకుండా.. 2023 లో ఆంధ్రప్రదేశ్ నిర్వహించిన ఎస్సై ఫలితాలలో ఎంపికయ్యాడు. తెలంగాణ రాష్ట్రం వద్దని ఏపీలోనే విధులు నిర్వహిస్తానన్నారు. అనంతపురం పీటీసీ కళాశాలలో ట్రైనింగ్ అనంతరం తుగ్గలి లో బాధ్యతలు చేపట్టాడు.



## నెలాఖరులోగా అర్హులైన కార్మికులకు పదోన్నతులు కల్పించండి..

### -దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** అర్హులైన రైల్వేకార్మిక వర్గానికి పదోన్నతులు, వార్షిక ఇంక్రిమెంట్ సమస్యలను దృష్టిలో ఉంచుకొని అర్హులైన రైల్వేకార్మికులకు ఈనెలాఖరులోగా పదోన్నతుల ప్రక్రియను, వార్షిక ఇంక్రిమెంట్ సమస్యలను సత్వరం పూర్తిచేయాలని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రతినిధి బృందం రైల్వే యాజమాన్యాన్ని కోరింది. యూనియన్ డివిజనల్ కార్యదర్శి యస్.విజయ కుమార్, కోశాధికారి శ్రీనివాస్ శర్మ, రైల్వే సహకార సొసైటీ డైరెక్టర్ రమేష్, ఆయా బ్రాంచిల కార్యదర్శులు రాజశేఖర్, శివాజీ, రామాంజినేయులురెడ్డి తదితరులు అదనపు డి ఆర్ ఎం సుధాకర్, డి పి ఒ హెచ్ ఎల్ ఎన్ ప్రసాద్ లతో కలిసి సమస్యల తీవ్రతను వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ...అర్హులైన రైల్వే కార్మికులకు డిసెంబర్ 31లోగా పదోన్నతులు కల్పించాలని, తద్వారా రాబోయే రోజుల్లో అమలులోకి రానున్న కేంద్ర 8వ వేతన సవరణ సంఘంలో వారికి ఆర్థిక న్యాయం జరుగుతుందని వివరించారు. లేనిపక్షంలో అర్హతలు ఉండి కూడా యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా కార్మికులు ఆర్థిక ప్రయోజనాలును నష్ట పోవాల్సి ఉంటుందన్నారు. ఈవిషయమై రైల్వే యాజమాన్యం కార్మికులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తామన్నారు.

## 20న పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఈనెల 20వ తేదీన స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. వీ. నరసింహారెడ్డి బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో ప్రముఖ 10 ఎం.ఎన్.సీ. కంపెనీ వారు వస్తున్నారని, జిల్లా కు చెందిన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని ఆయన తెలిపారు. పదవ తరగతి, ఇంటర్ మీడియట్, డిగ్రీ ఏ బ్రాంచ్ లోనైనా పూర్తి చేసిన వారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు పూర్తి వివరాలతో కూడిన బయోడేటా, సర్టిఫికెట్ల జిరాక్స్ కాఫీలతో శనివారం ఉదయం 9 గంటలకు హాజరుకావాలని ఆయన కోరారు. పూర్తి వివరాలకు 7801031771 నెంబర్ ను సంప్రదించాలని ఆయన సూచించారు.

## హెల్మెట్ ధరించడం ప్రతి పౌరుడి బాధ్యత

### - హెల్మెట్ ధారణపై తాడిపత్రిలో బైకు అవగాహన ర్యాలీ



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** హెల్మెట్ ధరించడం ప్రతి పౌరుడు బాధ్యత వహించాలి అని ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి పేర్కొన్నారు. తాడిపత్రి పట్టణంలో సబ్ డివిజన్ పరిధిలోని మండల కేంద్రాలలో ఉన్న పోలీస్ అధికారులు బుధవారం హెల్మెట్ ధారణపై బైకు అవగాహన ర్యాలీలు నిర్వహించారు.రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఆధ్వర్యంలో హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి అనే అంశంపై ఈ ర్యాలీ చేపట్టారు. బైకు అవగాహన ర్యాలీ తాడిపత్రి రూరల్ పోలీస్ స్టేషన్ నుండి అశోక్ పిల్లర్ వరకు నిర్వహించారు.తిరిగి అక్కడ రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద ముగిసింది.ఈ సందర్భంగా ఏఎస్పి ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో హెల్మెట్ ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. అనంతరం ఏఎస్పీ మాట్లాడుతూ... ద్విచక్ర వాహన ప్రమాదాల్లో తల గాయాల వల్ల ప్రాణనష్టం అధికంగా జరుగుతోందన్నారు. తాడిపత్రి సబ్ డివిజన్లో ఇటీవల జరిగిన ఫ్యాటల్ రోడ్ యాక్సిడెంట్స్ ఘటనల్లో ముగ్గురు తలకు హెల్మెట్ ధరించక పోవడం వల్లనే చనిపోయారన్నారు. అందుకే... హెల్మెట్ ధరించడం ద్వారా అనేక విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. రోడ్డు నిబంధనలను కచ్చితంగా పాటించడం ప్రతి పౌరుని బాధ్యత అని, భద్రతే ప్రధాన లక్ష్యంగా వాహనాలు నడపాలని సూచించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో ఎంవీఐ రాజగోపాల్,సీఐ లు శివ గంగాధర్ రెడ్డి, ఆరోహన్ రావు, ఎస్ఐలు ధరణిబాబు, ద్విచక్ర వాహన షోరూములైన రాయల్ ఎన్‌ఫీల్డ్, టీవీఎస్, హోండా, హీరో, సుజుకి షోరూముల మేనేజర్లు మరియు వారి సిబ్బంది, అర్జాస్ స్టీల్ ఫ్యాక్టరీ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఉద్రిక్తత

**వృద్ధురాలి మృతికి వైద్యులే కారణమంటూ బంధువుల ఆందోళన**

**గందరగోళమైన పరిస్థితి.. వైద్యం అందాలంటే డబ్బులు పెట్టుకోవాల్సిందేనా అంటూ తీవ్ర ఆరోపణలు**





**అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 17:** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో తీవ్ర ఉద్రిక్తత కొనసాగింది. శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లాలోని ఎర్రాయపల్లి గ్రామానికి చెందిన పార్వతి అనే మహిళ మృతి చెందింది. ఆమెకు గుండె సంబంధిత వ్యాధి కోసం ఆమెను సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. మంగళవారం శస్త్ర చికిత్స చేసి ఆమెకు ప్రత్యేక పరికరాన్ని అమరుచారు. దీనికి సంబంధించి ప్రభుత్వం పరికరాలను సప్లై చేయలేదని దీంతో 65 వేల రూపాయలు ఖర్చు పెట్టుకుంటే వారికి వైద్యం అందించగలమని సూచించారు. దీంతో వారి కుటుంబ సభ్యులు 65000 వెచ్చించి వైద్య సేవలకు అనుమతి అందించారు. దీంతో మంగళవారం శస్త్ర చికిత్స చేసిన అనంతరం ఆమెకు బుధవారం దానికి సంబంధించిన పైప్ తొలగించారు. తొలగించిన కొన్ని గంటల వ్యవధిలోనే మృతి చెందింది. దీంతో వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనలను వ్యక్తం చేశారు. వైద్యుల నిర్లక్ష్యమే ఇందుకు ప్రధాన కారణం అంటూ కనీస సౌకర్యాలు కూడా లేకుండా ప్రజల ప్రాణాలతో చెలగటం ఆడుతన్నారని తీవ్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సంబంధించిన వైద్యాధికారులు కనీసం పర్యవేక్షణను పూర్తిగా గాలికి వదిలేయడంతో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొందని విమర్శలు వెలువెత్తుతున్నాయి. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితికి కారణం ఎవరంటూ ప్రశ్నిస్తున్నారు. వైద్యులు వైద్య సేవలు అందించాలంటే భారీ మొత్తంలో డబ్బులు అడుగుతున్నారంటూ తీవ్రమైన విమర్శలు వెలువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో వసూళ్ల పర్వం ఏమాత్రం ఆగకపోగా దానికి కొనసాగింపుగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో కూడా పెద్ద ఎత్తున డబ్బులు డిమాండ్ చేస్తున్నారంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లా ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## గుప్త నిధుల దొంగలు ఎవరో వారికి బాగా తెలుసు : టిడిపి నేతలు

**2012-13లో ఆలయ గోపురాన్ని**

**కొల్లగొట్టి గుప్త నిధులు తీసుకెళ్ళిన దొంగలు ఎవరో మీకు తెలియదా...?**

**పూజారి విధి విధానాలను మార్చుకుని...**

**దేవాలయ పవిత్రతను కాపాడాలి...!**

**పూజారి రమణచారి రాజకీయ కుట్రల పేరుతో తప్పులను కప్పిపుచ్చుకోవడం సరికాదు...!**

**వైసీపీ నాయకుల ద్వంద్వ వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన భక్తాదులు**




**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని చెరువు కట్టపైన వెలసిన శ్రీ దుర్గా ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామివారి భక్తాదులు,గ్రామస్థులు,టిడిపి నాయకులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి టిడిపి మండల కన్వీనర్ గోరంట్ల మారుతీ నాయుడు,శింగనమల మార్కెట్ యార్డు ఛైర్మేన్ దండు శ్రీనివాసులు,నాయిబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ యం.ఆదినారాయణ,చెరువు ఆయకట్టు ఛైర్మేన్ బోయ సత్యనారాయణ,సీనియర్ నాయకులు ఉల్లికల్లు రంగారెడ్డి,సీ.వెంకటేష్ ,నాయకులు పట్నం నాగేష్ , కాయల సురేష్ యాదవ్ ,చలమయ్య యాదవ్ ,బోయ సురేష్ ,మొండెం వెంకటక్రిష్ట యాదవ్ ,డీలర్ శివ యాదవ్ ,డీలర్ సత్యనారాయణ,శంకర్ రాయల్ ,చిన్న అంజనేయులు,మాజీ ఎంపీటీసి మునెంద్ర,నారాయణ స్వామి యాదవ్ ,వడ్డే అంజి,బోయ వీరాంజి,బెస్త నారాయణస్వామి,బండి పరుశు రామ్ ,సుదర్శన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు స్వామివారి భక్తాదులు, టిడిపి నాయకులు మాట్లాడుతూ గుప్త నిధుల దొంగలు ఎవరో వైసిపి వారికి బాగా తెలుసునని శింగనమల మండల టిడిపి నేతలు ఆరోపించారు. 2012-13లో గుప్త నిధుల విమర్శలు చేసిన వైసిపి నాయకుడు ఆయన ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే ఆలయ గోపురాన్ని కొల్లగొట్టి గుప్త నిధులు తీసుకెళ్లారంటూ పలువురు నాయకులు ఆరోపించారు.అలాంటి వారు సేవలో ముందుండి నడిపించడంతో పాటు భక్తి విషయంలో ఇంకొంచెం ముందుండే బండారు కుటుంబాన్ని విమర్శించే అర్హత వారికి లేదంటూ మండిపడ్డారు.సాకే శైలజానాథ్ శింగనమల నియోజక వర్గంలో ఎక్కడైనా ఎప్పుడైనా సేవకు గానీ, భక్తికి గానీ పట్టుమని లక్ష రూపాయలు ఎమైనా సొంత నిధులు ఖర్చు చేశారేమో బహిరంగంగా చెప్పగలరా అని వారు ప్రశ్నించారు.పూజారి విధి విధానాలను మార్చుకుని,దేవాలయ పవిత్రతను కాపాడాలని తెలియజేశారు.పూజారి రమణచారి రాజకీయ కుట్రల పేరుతో తప్పులను కప్పి పుచ్చుకోవడం సరికాదని తెలిపారు.ఈ వ్యవహారాన్ని పక్కదారి పట్టించి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పైన,ఆమె తల్లి బండారు లీలావతి పైన రాజకీయ దాడి చేయడం పూర్తిగా వైసీపీ ప్రేరిత కుట్రగా ప్రజలు భావిస్తున్నారు. ఎమ్మెల్యే,ఆమె తల్లి గానీ ఎప్పుడూ దేవాలయ సంప్రదాయాలు, పవిత్రతకు కట్టుబడి ఉన్న నాయకులేనన్నది శింగనమల ప్రజలకు తెలిసిన సత్యం,ఆలయంపై దాడులు చేయాలని గానీ, పూజారిపై రాజకీయ ఒత్తిడి తేవాలని గానీ ఎక్కడా వారు ప్రయత్నించలేదన్నది స్పష్టమైన నిజం అంటున్నారు.ఇక వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి శైలజనాథ్ వ్యాఖ్యలకు అసలు నైతికతే లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.201213లో ఆయన ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే శ్రీ దుర్గాంజనేయ స్వామి ఆలయ గోపురాన్ని కొల్లగొట్టి గుప్త నిధులు తీసుకెళ్లారన్న ఆరోపణలు ఇప్పటికీ ప్రజల నోట నానుతున్నాయని విమర్శించారు.బండారు శ్రావణిశ్రీ, ఆమె తల్లి బండారు లీలావతి గత 20 ఏళ్లుగా దేవాలయాల అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కోసం నిరంతరం కృషి చేసిన నాయకులు అన్నారు.అలాంటి వారిపై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్థులు,స్వామివారి భక్తాదులు,టిడిపి కూటమి నాయకులు,వివిధపార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంతా కలిసి పనిచేస్తే అద్భుతాలు సృష్టించవచ్చు

▸▸ మొదటి పేజీ తరువాయి



నాయుడు రూ. 4వేలు ఫించన్‌తో పాటు అదనంగా మూడు నెలలలు రూ. 1000 చొప్పున కలిపి రూ. 7వేలు ఫించన్ అందజేసిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కిందన్నారు. కానీ మనం మాత్రం ఇంతటి అద్భుతాన్ని ప్రజలకు వివరించడంలో నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు. వైసీపీ లోని వారంతా టూరిస్టులనీ వారు ప్రెస్‌మీట్లు పెట్టి వెళ్లిపోతారని, మళ్లీ వారు ఎక్కడా కనిపించరని, అందుకే వారిది యాత్రికుల పార్టీ అంటూ ఎద్దేవా చేశారు. కదిరి పట్టణసమీపంలోని రూ. 47కోట్లతో ఫ్లైఓవర్‌ను మనమే పూర్తి చేశామని, వైసీపీ వారు ఐదేళ్లు ఏం చేశారో మీకే తెలుసన్నారు. మనం మాత్రం చేసిన అభివృద్ధి పట్ల ప్రజలకు చేరవేయలేదన్నారు. హంద్రీనీవా ద్వారా నియోజకవర్గంలోని ఎన్‌పీకుంట మండలానికి నీరు వస్తాయా? అన్న ఆలోచన కూడా లేదని, కానీ మన ప్రభుత్వం ఎన్‌పీకుంట మండలంలోని చెరువులకు నీటిని నింపడం జరిగిందని,ఇంత గొప్ప కార్యక్రమానికి ప్రజలకు వివరిస్తే.. ప్రజల మద్దతుకు ఎందుకు లభించదని, అందుకే నియోజకవర్గంలోని ప్రతి నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా సమావేశాలు పెట్టుకొని ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. సమావేశంలో తెదేపా కార్యనిర్వాహక రాష్ట్ర అధ్యక్షుడు పవన్‌కుమార్‌రెడ్డి, స్వచ్ఛ కార్పొరేషన్‌డైరెక్టర్ పర్వీన్‌భాను, నాయకులు కె.ఎస్.బహావుద్దీన్, మనోహర్‌నాయుడు, ఎద్దుల క్రిష్ణమూర్తి, బంగారు క్రిష్ణమూర్తి, కౌన్సిలర్లు అల్పాముస్తఫా, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, మండలాల నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్న వారిలో ఉన్నారు.




# ఎడ్యుకేషన్‌లో ఇన్స్పైర్ క్రైమ్..

▸▸ మొదటి పేజీ తరువాయి

ఏకంగా ఇతర పాఠశాలల నుంచి హాజరు కొనడం ప్రారంభించాడు. పాఠశాల నడిపేందుకు ఇన్స్పైర్ అకాడమీ నిర్వాహకుడికి ఎలాంటి అనుమతి లేకపోయినా.. పాఠశాల సమయంలో మాత్రం పాఠాలు బోధిస్తున్నాడు. ఒకటి కాదు రెండు కాదు జిల్లాలో తమకు మించి తోపులు లేరని ప్రచారం చేసుకున్నా.. చేసుకుంటున్నా.. విద్యాసంస్థల విద్యార్థులు సైతం ఈ అకాడమీలో దర్శనమిస్తున్నారు. పాఠశాల సమయంలో ఇక్కడ పదో తరగతి పాఠాలు వింటుంటే.. అక్కడ హాజరు ఎలా వేస్తున్నారో..? ఇన్స్పైర్ అకాడమీ ముసుగులో జరుగుతున్న ఎడ్యుకేషన్ క్రైమ్.. ఫీజుల వసూళ్లలో మరింతగా దగా.. ఏయే ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు హాజరు అమ్ముతున్నాయో.. ఆధారాలతో పాఠకుల ముందుకు తీసుకొస్తాం. విద్యాశాఖ అధికారులు దృష్టి సారిస్తే అమ్మ ఒడి వంటి ప్రతిష్టాత్మక పథకానికి తూట్లు పొడుస్తూ అడ్డదారిలో హాజరు అమ్ముతున్న ఆ పాఠశాలలపై కఠిన చర్యలు తప్పవని అంటున్నారు విద్యావేత్తలు.



# తెలివి తెల్లారినట్టే ఉంది..


▸▸ మొదటి పేజీ తరువాయి

అవుతుందే కానీ.. పరిష్కారం కాదని స్థానికులు వాపోతున్నారు. ప్రధానంగా వర్షపునీరు నిలబడే ప్రాంతమంతా వాణిజ్య సముదాయాలు ఉండడం వల్ల ఈ విధమైన నిర్మాణాలతో పెద్ద వర్షం పడితే నష్టం తీవ్రంగా ఉంటుందని కూడా చెబుతున్నారు. ఏదేమైనప్పటికీ.. కొండనాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిన చందంగా మారింది వ్యవహారం. నిర్మాణ దశలోనే ఉన్నందున నగరపాలక సంస్థ క్వాలిటీ కంట్రోలర్, ఇతర ఉన్నతాధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపకపోతే.. కొత్తూరు అమ్మవారి శాల రోడ్డు దుస్థితి మారడం కల్లే.

## సమస్యల పరిష్కారానికే జనసేన జనవాణి..



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి: సమస్యల పరిష్కారానికే జనసేన జనవాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జ్, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం ఆయన మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్ తో కలిసి పత్తి చంద్రశేఖర్ పాల్గొని ఫిర్యాదులను స్వీకరించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు తమ సమస్యల్ని అర్జీ రూపంలో సమర్పించారు. కూటమి ప్రభుత్వంలో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పని చేస్తున్నారని పత్తి చంద్రశేఖర్ అన్నారు. కార్యక్రమంలో వీర మహిళ ప్రాంతీయ కోఆర్డినేటర్ జయలక్ష్మి, లీగల్ సెల్ ప్రతినిధి పాతూరి రాజా పాల్గొన్నారు.




జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో వెంకట సుబ్బయ్య (ఫైల్ ఫోటో)

# శిక్ష..

**ఇంటి దొంగలను తప్పిస్తారా? శిక్షిస్తారా ?**

దొర దొరే. దొంగ దొంగే. దొరకు దొంగకు చాలా తేడా ఉంటుంది. దొర తప్పు చేయకుండా మీసం మెలేస్తూ ప్రశాంతంగా జీవిస్తాడు. దొంగ చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు కహానీలు చెబుతూ కాలం వెళ్ళబుచ్చి ఆఖరికి కటకటాల పాలవుతాడు. అదే జీవిత సత్యం. తెలిసి తప్పు చేస్తే అతన్ని దొంగ అంటారు. ఆ దొంగను ప్రోత్సహించిన వారు కూడా సమాజం దృష్టిలో దొంగే. పక్క ఆధారాలతో పత్రాలు పెట్టి మరి మేజర్ న్యూస్ నేటి దినపత్రిక సూర్య ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ లోని కొందరు ఉద్యోగుల నకిలీ వేషాలను బయటపెట్టాలా వరుస కథనాలను ప్రచురిస్తోంది. అయితే దేవుడు తప్పు చేసిన వారిని శిక్షించేందుకు సిద్ధంగా ఉన్నా పూజారి మాత్రం అటువైపుకు వెళ్లకుండా రక్షిస్తున్నాడట. అవును మీరు వింటున్నది నిజమే అదే జరుగుతుంది..



# నకిలీగాళ్ళ భారమంతా సుబ్బయ్య పైనే!?

**అనంతపురం, మేజర్ న్యూస్**

**ఓ మూడు గంటల పాటు ఆ ఇద్దరి విద్యార్హత పత్రాలు పరిశీలన**

**లేనిది ఉన్నట్లుగా కలెక్టర్ కు చెప్పాలంటూ విన్నపాలు**

**జిల్లా కలెక్టర్ ఆదేశాలను తుస్సు మనిపించే ముమ్మర ప్రయత్నాలు**

**జిల్లా అధికారులపై రాజకీయ ఒత్తిళ్లకు కసరత్తులు**

అనంతపురం జిల్లా పరిషత్ లో.. రక్షించకుంటే శిక్షించబడతావ్ సార్ మాకు పదోన్నతులు ఇచ్చింది మీరే. ఇప్పుడు మీరే ఈ పత్రాలు సరిగా లేవని పై అధికారికి నివేదిస్తే మాతోపాటు మీరు కూడా దొంగలవుతారు గుర్తించుకొని రక్షించండి. మీరు చెబితేనే కదా ఆ పై అధికారికి తెలిసేది. అన్ని సక్రమంగా ఉన్నాయని చెబితే అందరూ హాయిగా రక్షించబడతారు కదా అనే ఉచిత సలహాలను జిల్లా పరిషత్ లోని నకిలీ విద్యార్హత పత్రాల దొంగలు జిల్లా పరిషత్ ఉప కార్యనిర్వహణాధికారి వెంకటసుబ్బయ్య పైనే భారం అంతా వేసి నేడు తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం అసలు

**వివరాల్లోకి వెళ్తే...**

అనంతపురం జిల్లా పరిషత్ లోని వై. షేక్షావలి. అక్బర్ వలి, నాగభూషణ రెడ్డి లతో పాటు మరికొందరు ఉద్యోగుల విద్యార్హత పత్రాలు నకిలీవి అంటూ సొంత శాఖ నుండే తారాస్థాయిలో బహిరంగ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ ముగ్గురిలో మరీ ముఖ్యంగా వై. షేక్షావలి మొదటినుండి వివాదాస్పదమే. ఇతని టెన్త్ క్లాస్ మార్క్స్ మెమో, టీ సీ కళ్ళుండి పరిశీలించిన ఏ ఒక్కరైనా సరే అవి ఫేక్ అని ఇట్టే చెప్పొచ్చు. ఆయన తీసుకున్న సమయంలో ఉన్న టిసి ఆ కాలానికి సంబంధమే లేదు. టీసీ లోను మార్క్స్ కార్డు లోను పుట్టిన తేదీ వేరువేరుగా ఉండడం, ఐడెంటి మచ్చలు ఒకదానిలో ఉండి మరో దానిలో లేకపోవడాన్ని మన డిప్యూటీ సీఈవో సుబ్బయ్య కంటికి కనబడిందో లేదో మరి అదేవిధంగా అకౌంట్ టెస్ట్ పేపర్ వన్ పరీక్ష పాసు కాకుండానే షేక్షావలి పదోన్నతులు పొందారు అన్నది కార్యాలయంలో ఎవరినీ అడిగిన ఇట్టే చెప్పేస్తారు. ఇదే కాక ఆంధ్రలో ఎన్నో టైప్ రైటింగ్ ఇన్స్టిట్యూట్ లు ఉన్నప్పటికీ కర్ణాటకకు వెళ్లి అక్కడ అన్ని రకాల టైపు ఎగ్జామ్స్ పాసినట్లుగా ధ్రువపత్రాలను తీసుకుని రావడం ( అక్కడ ఆ ప్రదేశంలో ఆ ఇన్స్టిట్యూట్ లేదని సమాచారం) వాటిని అడ్డంబెట్టే పదోన్నతులు పొందడం పలువురు ఉద్యోగులను సైతం విస్మయానికి గురి చేస్తుంది. ఈ షేక్షావలిని చూసే మరో ఇద్దరూ ఉద్యోగులు కర్ణాటక సర్టిఫికెట్లు తెచ్చుకోవడం, అవి ఆంధ్రకు ఏమాత్రం సరికావని విజయవాడ వారు ధృవీకరిస్తున్న వాటినే జిల్లా పరిషత్ లో ప్రోత్సహించి మళ్లీ ఇప్పుడు డిప్యూటీ ఎంపీడీవోలుగా పదోన్నతులు కల్పించడం పై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి మరి పైవన్నీ ఆ ముగ్గురి విద్యార్హత ధ్రువపత్రాలు మన డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బయ్య క్షుణ్ణంగా పరిశీలించారా, వారు ఏమి చెప్పారో అదే కలెక్టర్ కు చెప్పి అన్ని సక్రమంగా ఉన్నాయని ఒప్పిస్తారా అన్నది తెలియాల్సి ఉంది. ఇక్కడ మరో విశేషం ఏమిటంటే వీరు ఏకంగా జిల్లా కలెక్టర్ నే కామెంట్ చేసే పరిస్థితికి ఎదిగిపోయారని తెలిసింది. రాజకీయ ప్రజాప్రతినిధులే కాదు వారి వారసులు చెప్పిన కలెక్టర్ వినాల్సిందేనని, ప్రజా సమస్యలు విన్నవించుకునేందుకు వచ్చిన ప్రజలను సైతం ఆ సోమవారం పక్కనపెట్టి ఓ ఎంపీ కుమారునితో ఓ 20 నిమిషాల పాటు మాట్లాడింది వాస్తవం కాదా, అవసరమైతే ప్రజాప్రతినిధులతోనే చెప్పిస్తాము మా ఉద్యోగానికి ఏమీ డోకా లేదు సుబ్బయ్య మేము చెప్పింది అక్కడ చెప్పండి అన్నట్లుగా జడ్పీ లో ఆ నకిలీ ఉద్యోగుల వ్యవహారం తయారైందని తెలుస్తోంది. అసలు ఎవరు ఆ ఉద్యోగులు అన్నది మరో కథనంలో స్పష్టంగా వారి చిత్రాలు పెట్టి మరి బాహ్య ప్రపంచానికి తెలియజేసేలా మేజర్ న్యూస్ సంసిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాము.

## విశాఖ రైల్వే జోనల్ కార్యాలయంలో పని చేయాలనకున్న రైల్వే నాన్-గెజిటెడ్ సిబ్బందికి ఆహ్వానం..

**-హెచ్ ఆర్ ఎం ఎస్ ద్వారా జనవరి 17లోపు దరఖాస్తులు సమర్పించాలి...**

**- నోటిఫికేషన్ జారీచేసిన ప్రత్యేక అధికారి..**



**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** విశాఖ కేంద్రంగా కొత్తగా ఏర్పాటు కానున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ కేంద్ర కార్యాలయంలో పని చేసేందుకు ఆసక్తి ఉన్న దక్షిణ మధ్య రైల్వేలో విజయవాడ,గుంటూరు,గుంతకల్లు, ప్రస్తుతం తూర్పుతీర రైల్వే జోన్ లోని విశాఖపట్నం డివిజన్ లలోని వివిధ విభాగాలలో, కేటగిరీలలో పనిచేస్తున్న ఔత్సాహికులైన నాన్-గెజిటెడ్ క్యాడర్ సిబ్బంది ఈనెల 16 నుంచి జనవరి 17లోపు తమ తమ దరఖాస్తులను నిర్ణీత దరఖాస్తు ఫారంలో భర్తీచేసి హెచ్ ఆర్ ఎం ఎస్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రత్యేక అధికారి (ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ) ఆదేశాలు జారీచేశారు. ఈమేరకు ఆయన జారీచేసిన నోటిఫికేషన్ నంబర్ 01/2025 ప్రకారం అన్నివిభాగాల్లో పనిచేస్తున్న చీఫ్ ఆఫీసు సూపరింటెండెంట్ లు, ఆఫీసు సూపరింటెండెంట్ లు, సీనియర్, జూనియర్ క్లార్కులు,జనరల్ అసిస్టెంట్ లతో పాటు, అకౌంట్స్, జనరల్ అడ్మినిస్ట్రేషన్, సివిల్ ఇంజనీరింగ్, కమర్షియల్, ఎలక్ట్రికల్, మెకానికల్, మెకానికల్ పవర్/ ఎలక్ట్రికల్ ఆపరేషన్స్,మెడికల్, ఆపరేటింగ్, సెక్యూరిటీ,సిగ్నల్, టెలికాం,స్టోర్ విభాగాలలోని కీలక కేటగిరీలలో పనిచేస్తున్న సిబ్బంది నుంచి దరఖాస్తులను పిలిచారు. దరఖాస్తు చేసుకున్న ఆసక్తి గల అభ్యర్థులు,ఎంపికైన సిబ్బంది విశాఖలో ఏర్పాటు కానున్న దక్షిణ కోస్తా రైల్వే జీఎం కార్యాలయంలో పనిచేయవలసి ఉంటుంది.

## లక్ష్మి నరసింహస్వామి ఆలయ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందికుంట

కదిరి అర్బన్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం ఆలయ ఆవరణలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆవిష్కరించారు. మొదటగా ఎమ్మెల్యే కందికుంటకు ఆలయ ప్రధాన అర్చకులు ఎ.వి.నరసింహాచార్యులు శేషవస్త్రం కప్పి సన్మానించారు. అనంతరం ఆలయ సహాయ కమిషనర్ వెండిదండి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ 2026 నూతన సంవత్సరం కదిరి ప్రాంత వాసులతో పాటు అన్ని ప్రాంతాల వాసులు సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో గడపాలని, లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు భక్తులందరిపై ఉంటాయని తెలిపారు. ఈ



నెల 30 ముక్కోటి ఏకాదశి సదర్భంగా స్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులకు సూచించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా గతంలో ఎన్నడూ లేని విధంగా అలకరించి, ప్రతి ఒక్క భక్తుడికి స్వామి వారి దర్శన భాగ్యం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఎ.వి.పార్థసారధి ఆచార్యులు, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారధి, కెఎస్. బహావుద్దీన్, పచ్చిపుసులు సూరి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## కదిరి పట్టణ టిడిపి అధ్యక్షుడిగా డైమండ్ ఇర్ఫాన్ రెండోసారి ఎంపిక

### ఎమ్మెల్యే కందికుంట కు కృతజ్ఞతలు తెలిపిన డైమండ్ ఇర్ఫాన్



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ బుధవారం నియోజక వర్గం లోని కదిరి పట్టణంతో పాటు మండలాల కన్వీనర్లను ఎంపిక చేయడం జరిగింది. కదిరి పట్టణ అధ్యక్షుడిగా ప్రస్తుతం కొనసాగుతున్న డైమండ్ ఇర్ఫాన్ యధావిధిగా కొనసాగిస్తూ ఎంపిక చేయడం జరిగింది. డైమండ్ ఇర్ఫాన్ టిడిపి పట్టణ అధ్యక్షుడిగా ఉంటూ పట్టణంలో పార్టీ అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ గుర్తించి మరోసారి ఆయనకు పట్టణ అధ్యక్షుడిగా అవకాశం కల్పించారు. సందర్భం గా డైమండ్ ఇర్ఫాన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తనను రెండవసారి పట్టణ అధ్యక్షుడిగా నియమించడం జరిగిందని, ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే తనపై పెట్టిన బాధ్యతను తూచా తప్పకుండా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నడుచుకుం టూ పార్టీ పూర్వాభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన పేర్కొనడం జరిగింది.

# ప్రతి వ్యవస్థలోనూ పారదర్శకత అవసరం

### అంగన్వాడీ కార్యకర్తలకు 5జీ సెల్‌ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

కదిరి, మేజర్‌న్యూస్ : ప్రతి వ్యవస్థలోనూ పారదర్శకత చూపాలన్న ఆలోచన తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంగన్వాడీ కార్యకర్తలకు 5జీ సెల్‌ఫోన్లు పంపిణీ చేయడం జరుగుతోందని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం కదిరి ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సీడీపీఓ రాధిక అధ్యక్షతన కార్యకర్తలకు 5జీ సెల్‌ఫోన్ల పంపిణీ కార్యక్ర మానికి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని అంగన్వాడీ కేంద్రాలకు 5జీ సెల్‌ఫోన్లు అందజేస్తున్నారని, అందులో భాగంగానే కదిరి నియోజకవర్గంలోనూ అంగన్వాడీ టీచర్లకు సెల్‌ఫోన్లతో పాటు 73 మినీ సెంటర్లగాను 57 సెంటర్ల ను అప్‌గ్రేడ్ చేస్తూ వారికి నియామకపత్రాలను అందజేస్తున్నట్లు తెలిపారు. వారికి రూ.11,500లు వేతనంతో పాటు సహాయకులు కూడా ఉంటార న్నారు. తల్లిదండ్రులు బిడ్డలకు జన్మనిస్తే అంగన్వాడీ కార్యకర్తలే వారికి విద్యా బుద్ధులు నేరుతారన్నారు. గత ప్రభుత్వ హయాంలో మీరు రోడ్డెక్కారని, కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవం గల ముఖ్యమంత్రి అని, మీ కోర్కెలు, మీ సమస్యలు, మీ అవసరాలు, మీ ఆకాంక్షలను నెరవేర్చుతారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రపంచ దేశాలు అన్నీ టెక్నాలజీతో ముందుకు





సాగుతున్నాయని, అందుకే మనం కూడా టెక్నాలజీ అందిపుచ్చుకోవాలని, లేనిపక్షంలో మన కూడా వెనుకబడుతామని తెలిపారు. ప్రతి వ్యవస్థలోనూ టెక్నాలజీ అవసరమని, పారదర్శకతతో నిర్వహించాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 5జీ సెల్‌ఫోన్లు అందజేస్తున్నారన్నారు. టెక్నాలజీ వినియోగంలో రెండుశాతం కంటే ఎక్కువగా ఇబ్బందులు లేవని, ప్రతి కార్యకర్త అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలను మీ బిడ్డలకంటే ఎక్కువగా చూసుకోవాలని తెలిపారు. సమావేశంలో అంగన్వాడీ సూపర్‌వై జర్లు మమత, నిహారిక, దీప, నరసమ్మ, అలివేలమ్మ, బ్లాక్ కోఆర్డినేటర్ శోభన, కార్యాలయ ఉద్యోగి కళ్యాణి, తెదేపా నాయకులు కె.ఎస్. బహావుద్దీన్, క్రిష్ణమూర్తి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభువు చెప్పిన సూత్రాలు ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి..

### ఎమ్మెల్యే పల్లె సింధూర..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: యేసు ప్రభు చెప్పిన సూత్రాలు, కుటుంబ విలువలు ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాల ని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ సెమీ క్రిస్మస్ వేడుకల లో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ యేసు ప్రభువు చెప్పిన సూత్రాలు, సమాజ విలువలను పాటిస్తూ సాటి మానవులకు చేతనైన సహాయం చేయడమే ప్రభు వుకు మనం అర్పించే నిజమైన నివాళి అవుతుందన్నారు. తాను చిన్నప్పుడు క్రిస్మస్ వేడుకలలో ఉత్సాహంగా పాల్గొని జెరూసలేం సైతం వెళ్లి వచ్చానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.క్రిస్మస్ పండుగ అందరి జీవితాలలో ఆనందాలను నింపాలని, ఆయన ప్రబోధనలను అందరూ అనుసరించాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సెమీ క్రిస్మస్ వేడుకలను జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర, వివిధ కార్పొరేషన్ చైర్మన్ లు శ్రీదేవి, శ్రీనివాస్, మనిదీయ, వెంకటరమణ తదితరులు ప్రారం భించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఈ సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నా రు. కార్యక్రమంలో పలువురు పాస్టర్లు ప్రభువు బోధనలను వివరించారు.

## విద్యానగర్‌లో పర్యటించిన మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్



హిందూపురం టౌన్ మేజర్ న్యూస్: హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు పట్టణం లోని మున్సిపాలిటీ పరిధిలో విద్యానగర్ ప్రాంతం నందు మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ వార్డు లో పర్యటిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని రోడ్లు కాలువలు నిర్మాణం చేపడతామని తెలిపారు. అనంతరం ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నో సంవత్సరాలు లుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వార్డు ప్రజలకు ఎమ్మెల్యే బాలకృష్ణ ఆధ్వర్యంలో త్వరలో విడుదల కానున్న 92 కోట్ల రూపాయల్లో వార్డుల అభివృద్ధి దిశకు తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు హనుమంతు, మెదా శివ, వాసు చౌదరి, మారుతి సచివాలయం సిబ్బంది మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## అల్లూరికి అండగా నిలిచిన ఫజులుల్లా ఖాన్

### షేక్ మదీనా పుస్తకావిష్కరణ....

హిందూపురం టౌన్ మేజర్ న్యూస్: హిందూపురం పట్టణంలో భారతీయ తెలుగు సాహిత్య అకాడమీ అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో రచయిత సయ్యద్ నసీర్ అహ్మద్ రచించిన అల్లూరికి అండగా నిలిచినఫజులుల్లా ఖాన్ - షేక్ మదీనా పుస్తకావిష్కరణ కార్యక్రమం డీఎస్పీ మహేష్ చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్ నాయుడు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జనార్దన్, అఖిల భారత షాహిద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫరూఖ్ కవులు రచయితలు రాజశేఖర రెడ్డి ఏటిగడ్డ అశ్వర్థనారాయణ గంగాధర్.మౌలానా సాజిద్ మౌలానా ఇర్ఫాన్ మౌలానా ఉబేదుల్లా హుసేన్ జామియా మైస్ ముతవల్లి ఫారూఖ్ అబూ హురైరా మసీదు ముతవల్లి అన్సార్, తదితరులు పాల్గొని పలువురు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమం లో బ్రిటిష్ బానిస సంకెళ్లు ఛేదించడానికి పోరాడిన అల్లూరి సీతారామరాజు కు వెన్నుదన్ను గా నిలిచి అల్లూరి సీతారామరాజు కు తుపాకీ గురిపెట్టటం తుపాకీ కాల్చటం నేర్పిన గురువు షేక్ మదీనా గురించి అల్లూరి సీతారామరాజు కు వెన్నుదన్ను గా నిలిచి స్వాతంత్ర్య ఉద్యమం లో సహకరించిన పోలవరం డిప్యూటీ కలెక్టర్ అల్లూరికి అండగా నిలిచిన ఫజులుల్లా ఖాన్ గురించి ఈ పుస్తకం మానవీయ సందేశాన్ని మత సామరస్య సందేశాన్ని దేశభక్తి సందేశాన్ని ఇస్తుందని ఫజులుల్లా ఖాన్ జ్ఞాపకార్థం ఫజులుల్లా బాద్ గా ఊరి పేరును ప్రజలు పెట్టారని ఫజులుల్లా ఖాన్ సుబ్రహ్మణ్యేశ్వర ఆలయాన్ని నిర్మించి ఆలయ బాగోగులు ఆలయ నిర్వహణ కు తన 15 ఎకరాల భూమిని దానం చేయడం మత సామరస్యానికి నిదర్శనం అని ఇలాంటి మహా మనీషి చరిత్రను వెలికితీసి దేశం లో సామరస్య వతావరణం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న చరిత్రకారుడు సయ్యద్ నసీర్ అహ్మద్ లాంటి మహనీయుడికి ఋణ పడిఉంటామని పేర్కొన్నారు.

## 19 న హిందూపురం జిల్లా సాధన కొరకు నిరసన ర్యాలీ



హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలో ఈనెల 19 న హిందూపురం జిల్లా సాధన కొరకు నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఈ ర్యాలీకి అన్ని రాజకీయ పార్టీల నాయకులు కుల సంఘాల నాయకులు సంఘీభావం తెలిపి పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని బుధవారం జిల్లా సాధన సమితి, విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూపురం జిల్లా సమితి, విద్యార్థి సంఘాల ఆధ్వర్యం లో అమరజీవి పొట్టి శ్రీరాములు సర్కిల్ నుండి గురునాథ్ సర్కిల్ లోని ఎన్టీఆర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు . ఈ సందర్భంగా బుధవారం ఉదయం నుండి అన్ని రాజకీయ పార్టీల నాయకు లను, కుల సంఘాల నాయకులను కలిసి నిరసన కార్యక్రమం లో పాల్గొని సంఘీభావం తెలపాలని కోరమన్నారు. అదేవిధంగా జిల్లా సాధన సమితి సభ్యులు జామియా మస్జిద్ కమిటీ ముతవల్లి కేవీటీ అస్లాం ఖాన్, మెంబర్స్ ఎం డి ఎస్ ఇందద్ ,అస్లాం,బాబా, రెహ్మాన్, కురబసంఘం అధ్యక్షులు, కమిటీ సభ్యులు గంగాధర్ ,లక్ష్మీనారాయణ నాయిబ్రాహ్మణ సంఘం నరసింహమూర్తి ,రమేష్, నాగేంద్ర, సుబ్బారాయుడు ని కలిసి మాట్లాడుతూ హిందూపురం ప్రజల చిరకాల కోరిక వాంఛ ఇదీ ఇప్పుడు పోరాడక పోతే ఎప్పుడు జిల్లా రాదని ఇప్పుడు కలిసి కట్టుగా పోరాడి సాధిస్తాం అని అందరికీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాధన సమితి గౌరవ అధ్యక్షులు బాలాజీ మనోహర్, అధ్యక్షులు ఇందాద్, ప్రధాన కార్యదర్శి బీఎస్పీ శ్రీరాములు, గౌరవ సలహాదారు ఉమర్ ఫరూక్ ,ప్రచార కార్యదర్శి జమీల్, ఉపాధ్యక్షులు బాబావాలి, అమానుల్లా కార్యదర్శులు కదరిష్, నూర్ మొహమ్మద్, అతిక్ నరసింహమూర్తి,రమణ , భారత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కోడిపల్లిలో సాదా బైనమా భూములపై గ్రామసభ



లేపాక్షి మేజర్ న్యూస్: మండల పరిధిలోగల కోడిపల్లి గ్రామంలో సాదా బైనమా భూములపై గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు , సాదా బైనమా అనగా గతంలో విక్రయ పత్రాలు రాసుకొని రిజిస్టర్ కాని భూములను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇప్పుడు అవతల పార్టీలతో సంబంధం లేకుండా సాదా బైనమా భూములుగా రిజిస్టర్ చేసుకోవచ్చని తహసిల్దార్ గ్రామ సభ కార్యక్రమంలో పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో వీఆర్వో, ఎంపీటీసీ గంగాధర్, పార్లమెంట్ బీసీ సెల్ నాయకుడు నాగరాజు, సతీష్, మాజీ సర్పంచు లు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# సూదులేసేవారు కరువయ్యారు !!

**పర్యవేక్షించని ఉన్నతాధికారులు**
**నిద్రవస్థాలో నర్సింగ్ సూపరింటెండెంట్**
**రోగుల ఆందోళన ,కనీస వైద్య సేవలు కరువు**
**రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జిల్లాలో దారుణం**



అనంతపురం, మేజర్ న్యూస్..నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అత్యవసర వైద్య విభాగంలో సూదులు వేసే నర్సింగ్ సిబ్బంది లేక రోగులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. షిఫ్టు మారే సమయంలో ఇష్టం వచ్చినట్లుగా విధులు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో పరిస్థితి రోజురోజుకు దిగజారిపోయింది. ఉదయం 8 గంటల సమయంలో మధ్యాహ్నం రెండు గంటల సమయంలో రాత్రి 8 గంటల సమయంలో విధులకు హాజరు కావాల్సిన నర్సింగ్ సిబ్బంది తొమ్మిది గంటలవుతున్న విధులకు రాక తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఏకంగా బుధవారం ఓ రోగి తనకు సూది వేయాలని ఆందోళనకు దిగాడు. తాను ప్రమాదవశాత్తు కింద పడ్డానని తీవ్రమైన నొప్పి కారణంగా అనేక ఇబ్బందులు పడుతున్న కనీసం పట్టించుకునేవారు కరువయ్యారంటూ తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశాడు. దీంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగంలో ఆందోళనకరమైన పరిస్థితి నెలకొంది. పట్టించుకోని అధికార యంత్రాంగం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో నర్సింగ్ సిబ్బంది ఇష్టాను సారమైన విధులు నిర్వహిస్తున్న నర్సింగ్ సూపరింటెండెంట్ పూర్తి నిద్రావస్థలో ఉన్నట్లుగా తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. మామూళ్ల మత్తులో తొగుతున్న ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఉన్నతాధికారులకు వత్తాసు పలుకుతూ విధులలో ఉన్నా లేకున్నా వారికి పూర్తి స్వేచ్ఛను అందించడంతో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొందని విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అంటేనే ప్రస్తుతం భయపడే పరిస్థితి నెలకొంది. విధులకు హాజరవుతున్నారా లేదా అని చూసుకునే పరిస్థితి కూడా పూర్తిగా మారిపోయింది. నిర్లక్ష్యపు నీడన విధులు నిర్వహిస్తున్నారు అంటూ విమర్శిస్తున్నారు. పర్యవేక్షణ గాలికి వదిలేసారు......ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ఆయా విభాగాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన అధికారులు నాలుగు గంటల తర్వాత అసలు ఆసుపత్రి అంటే ఏమిటో తెలియలేని దౌర్భాగ్యమైన పరిస్థితుల్లో వారు విధులు నిర్వహిస్తున్నారు. వీరికి తోడు ఆర్ఎంవోలు కేవలం పెత్తనం చలాయించడం తప్ప చేసింది ఏమీ లేదంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన అధికారులు చుట్టపు చూపు వ్యవహారం పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంతటి దౌర్భాగ్యమైన పరిస్థితి ఉన్న కనీసం పట్టించుకునేవారు కరువయ్యారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జిల్లాలో ఇది పరిస్థితి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో కనీసం నర్సింగ్ సిబ్బంది విధులలో లేకున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. గతంలో సూపరింటెండెంట్ గా వ్యవహరించిన పంతానే ప్రస్తుతం కొనసాగుతోందని ఒక్కరు కూడా ఆసుపత్రి వ్యవహారాలలో పర్యవేక్షణను పూర్తిగా గాలికి వదిలేసారని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి పర్యవేక్షణ చేసే వారు కరువు కావడంతో ఇలాంటి నిర్భయమైన నిర్లజ్జతతో విధులు నిర్వహిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు పర్యవేక్షించరు ఎవరికి వారు యమునా తీరేగా వ్యవహరిస్తుండడంతో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది.

## స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించండి

**నేలకోట ఎస్సీ కాలనీవాసులు ఎమ్మార్వో కు విజ్ఞప్తి**



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ నేలకోట గ్రామంలో ఎస్సీ కాలనీ లో ఎవరైనా చనిపోతే పూడ్చడానికి స్థలం లేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నామని వెంటనే స్థలాన్ని గుర్తించి స్మశాన వాటికను ఏర్పాటు చేయాలని నెలకోట ఎస్సీ కాలనీ వాసులు తాసిల్దార్ సురేష్ బాబుకు వినిత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ కచ్చితంగా స్థలాన్ని గుర్తించి స్మశాన వాటికను ఏర్పాటు చేస్తామని,అన్నారు. నెలకోట వీఆర్వో, సర్వేయర్ కు స్థలాన్ని గుర్తించి వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో నరసింహులు కోటప్ప మల్లేష్ లక్ష్మీనారాయణ గంగాద్రి, తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగుల సమస్యలపై అవగాహన సదస్సు



ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్: దివ్యాం గుల సమస్యల పరిష్కారం, హక్కు లపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ధర్మ వరం పట్టణం ఎన్టీహోమ్ లో సక్షమ్ ధర్మవరం శాఖ ఆధ్వర్యంలో నిర్వహించి న దివ్యాంగుల సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. హరీష్ బాబు మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో గౌరవంగా, స్వావలంబనతో జీవించేలా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా దివ్యాంగుల పెన్షన్లు, వైద్య సహాయం, ఉపాధి అవకాశాలు, గుర్తింపు కార్డులు, రవాణా సౌకర్యాలు వంటి అంశాల్లో పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

## విశ్రాంత ఉద్యోగుల సేవలు అమూల్యమైనవి

**- హరీష్ బాబు**



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్: ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ధర్మవరం శాఖ ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ధర్మవరం పట్టణంలోని ఎన్టీఓ హోమ్‌లో సీనియర్ విశ్రాంత ఉద్యోగులకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు గారు హాజరై మాట్లాడుతూ, ప్రభుత్వ వ్యవస్థ బలోపేతానికి విశ్రాంత ఉద్యోగులు చేసిన సేవలు అమూల్యమైనవని అన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా సమాజానికి దిశానిర్దేశం చేసే అనుభవం, విజ్ఞానం విశ్రాంత ఉద్యోగులకే సొంతమని పేర్కొన్నారు. యువతకు వారు ఆదర్శప్రాయులని, వారి సూచనలు, సలహాలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని హరీష్ బాబు అన్నారు. ఈ సందర్భంగా సుదీర్ఘ కాలం ప్రభుత్వ సేవలో నిబద్ధతతో పనిచేసి ప్రజలకు సేవలందించిన విశ్రాంత ఉద్యోగులను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమంపై సమావేశం



తాడిమర్రి మేజర్ న్యూస్ :- మండల స్థాయిలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణకు సంబంధించి అవగాహన సమావేశం డాక్టర్ హరిత ఆధ్వర్యంలో బుధవారం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సీహెచ్ఓలు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా చేపట్టవలసిన ముఖ్య అంశాలపై హరిత సవివరంగా వివరించారు. ముఖ్యంగా పోలియో వ్యాక్సిన్ నిర్వహణ విధానం, వ్యాక్సిన్ భద్రత, కోల్డ్ చైన్ నిర్వహణ, పోలియో బూత్‌ల వద్ద పాటించవలసిన జాగ్రత్తలు, పిల్లలకు పోలియో చుక్కలు వేయు సమయంలో తీసుకోవలసిన చర్యలు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించే విధానాలపై స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ఈ మండలంలో మొత్తం 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలు 2,813 మంది ఉన్నారని, వీరందరికీ పోలియో చుక్కలు తప్పనిసరిగా అందేలా ప్రతి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పోలియో నిర్మూలనే లక్ష్యంగా ప్రతి ఒక్కరు బాధ్యతతో తమ విధులను నిర్వర్తించాలని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆరోగ్య సిబ్బంది మరియు కార్యకర్తలు అందరూ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తమ పూర్తి సహకారం అందిస్తామని తెలియజేశారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యం




గోరంట్ల, మేజర్ న్యూస్ : విద్యతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యం అవుతుందని మాజీ యంపిపి విద్యాధరణి వెల్లడించారు. పట్టణంలో గల బాలికల ఉన్నత పాఠశాల బుదిలి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి స్టడీ మెటీరియల్ ను ఆమె పంపిణీ చేయడం జరిగింది. గోరంట్ల బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాలతి అధ్యక్షతన నిమ్మల విద్యాధరణి పిల్లలకు పుస్తకాలు అందజేయడం జరిగింది. తదనంతరం పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది అందరూ కలిసి నిమ్మల విద్యాధరణి ఘనంగా సన్మానించారు. అలాగే మధ్యాహ్న భోజన ఏజెన్సీ వారిని పలకరించి పిల్లలకు ఆహారం రుచిగా చేసి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు మురళి, కిష్టప్ప, చాంద్ భాషా, నగేష్, రామాంజనేయులు, తెలుగుదేశం పార్టీ నాయకులు షామీర్ భాషా, వృషభ దేవుడు, దేవాంగం నరేష్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ బుగ్గ సంగ మేశ్వర స్వామి హుండీ లెక్కింపు



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్ మండలంలోని బుగ్గ సంఘాల గ్రామంలోని బుగ్గ సంగమేశ్వర స్వామి హుండీ లెక్కింపు బుధవారం జరిగింది. స్వామి వారి హుండీలు తెరిచి లెక్కింపు చేయగా నగదు గా రూ. 1,87,972 లు, వచ్చినది. అన్నదాన హుండీ ద్వారా రూ. 11,197 ఈ మొత్తము తేది. 28.03.2025 నుండి తేది. 17.12. 2025 వరకు అనగా 9 నెలలకు ఈ హుండీ లెక్కింపు చేయగా మొత్తం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమములో కె.విజయ్ కుమార్ కార్యనిర్వాహన అధికారి ఉండబండ ఆలయము వారి పర్యవేక్షణలో ఆలయ కార్యనిర్వాహణాధికారి, పాలక మండలి చెర్మన్ సభ్యులు గ్రామ పెద్దలు, గ్రామీణ బ్యాంకు మేనేజర్ అధ్వర్యంలో లెక్కించడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమములో ఆలయ ఈవో కృష్ణయ్య, చైర్మన్ ఈశ్వరయ్య, సభ్యులు లాలిరెడ్డి,ప్రకాశరావు, కే.సుబ్బన్న, ఈ.అరుణ గంగమ్మ గ్రామ పెద్దలు జయ రామిరెడ్డి, శివయ్య,హనుమాన్ సేవ సమితి గుంతకల్లు వారు,గుంతకల్లు మహిళ భక్తులు అర్చకులు మంజునాథ స్వామి, సంపత్ స్వామి గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలుగా నిలవండి



నార్పల మేజర్ న్యూస్ వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత ప్రియతమ నాయకుడు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త మాజీ మంత్రివర్యులు డాక్టర్ సాకే శైలజనాథ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నార్పల మండల పరిధిలోని ఆదివారం ఎస్సీ ఫంక్షన్ హాల్ నందు ఉదయం 9:30 నిమిషాలకు.మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయుచున్నారు. శింగనమల నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అధికారులు, కార్యకర్తలు మెగా రక్తదాన కార్యక్రమంలో రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరుతున్నాం. లిలిరక్తదానము చేయాలనుకున్నవారులి తమ పేర్లను గవ్వల సాయి క్రిష్ణ :- 9494981640సోహెల్ తన్వీర్ :- 7780620263హరినాథ్ రెడ్డి :- 7981083135మహేష్ నాయక్ :- 9515201020గవ్వల ప్రవీణ్:- 6309490184వీరికి తెలియజేయగలరని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో వాహనాల వేలం.. మద్యం ధ్వంసం

చెన్నై కొత్తపల్లి:( మేజర్ న్యూస్) ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం చెన్నై కొత్తపల్లి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించారు. జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి గోవింద నాయక్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం అత్యంత పారదర్శకంగా జరిగింది. ఎక్సైజ్ నేరాల్లో పట్టుబడి, ప్రభుత్వానికి జప్తు చేయబడిన 5 ద్విచక్ర వాహనాలకు వేలం పాట నిర్వహించారు. నిర్ణీత ధర: రూ. 68,000/-.పాడుకున్న వేలం పాట ధర: రూ. 81,400/- జీఎస్టీ మొత్తం: రూ. 14,652/- మొత్తంగా వచ్చిన ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానాకు జమ చేసినట్లు అధికారులు వెల్లడించారు. మద్యం ధ్వంసం: వాహనాల వేలంతో పాటు, గతంలో వివిధ ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన అక్రమ మద్యాన్ని కూడా అధికారుల సమక్షంలో ధ్వంసం చేయడం జరిగింది. ఈ



కార్యక్రమంలో చెన్నై కొత్తపల్లి ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది మరియు ఇతర చెన్నై కొత్తపల్లిఅధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. చట్టవిరుద్ధంగా మద్యం రవాణా చేసినా లేదా విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని, పట్టుబడిన ఆస్తులను నిబంధనల ప్రకారం వేలం వేస్తామని హెచ్చరించారు.

## గుడిబండ చెరువుకు కృష్ణా జలాలు

### జల హారతి గుడిబండ చెరువు లో పండుగ

గుడిబండ మేజర్ న్యూస్ : గుడిబండ చెరువుకు కృష్ణా జలాలు రావడంతో ప్రజలు కార్యకర్తలు పండగ వాతావరణం లో మునిగిపోయారు ఎన్నో రోజుల కళ ఈ రోజుకి ఫలించింది. సీఎం చంద్రబాబు నాయుడు



డిప్యూటీ పవన్ కళ్యాణ్ మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప సింగల్ విండో అధ్యక్షులు మదనకుంటప్ప లింగట్ అధ్యక్షులు దుర్గేష్ మండల జనసేన అధ్యక్షుడు మంజునాథ్ గుడిబండ డీలర్ జానీ మండల ఫీల్డ్ అసిస్టెంట్లు శ్రీరామప్ప మండల మహిళలు స్థానిక ముఖ్య నాయకులు కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున జల హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు.

## తెలుగుదేశం పార్టీ మండల కమిటీల ను ఎంపిక చేసిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



కదిరి, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ కదిరి పట్టణ అధ్యక్షుడితోపాటు, ఆరు మండలాల మండల కమిటీ అధ్యక్షులను బుధవారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఎంపిక చేయడం జరిగింది. బుధవారం పట్టణ సమీపంలోని పివిఆర్ ఫంక్షన్ హాల్ నందు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆ పై మండల కమిటీల ఎంపికలు నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకొని ఎంపిక చేయడం జరిగింది. కదిరి పట్టణ అధ్యక్షులుగా డైమండ్ ఇర్ఫాన్ గారిని యధావిధిగా కొనసాగించడం జరిగింది.కదిరి రూరల్ మండల అధ్యక్షులుగా రేకే హరికృష్ణ నూతన మండల పార్టీ అధ్యక్షుడిగా ఎంపిక చేశారు. గాండ్లపెంట మండల అధ్యక్షులుగా గొడ్డు వెలుగుల ప్రసాద్ నూతన మండల పార్టీ అధ్యక్షుడుగా నియమించారు. ఎన్‌పి కుంట మండల అధ్యక్షుడిగా రాముల నాయుడు, తలుపుల మండలం పార్టీ అధ్యక్షుడిగా మేడ శంకర నూతనంగా ఎన్నుకోవడం జరిగింది. నల్లచెరువు మండల పార్టీ అధ్యక్షుడిగా రాజశేఖర్, తనకల్లు మండల పార్టీ అధ్యక్షుడిగా తొట్లపల్లి రెడ్డిశేఖర్ రెడ్డిని యధావిధిగా కొనసా గించడం జరిగింది.పార్టీ పదవులు పొందిన వారిని అభినందిస్తూ నూతనంగా ఎన్నుకోబడిన మండల పార్టీ అధ్య క్షులు, యధావిధిగా కొనసాగించిన టౌన్, మండల అధ్యక్షులు బాధ్యతగా ప్రతి ఒక్కరిని కలుపుకుంటూ పార్టీని బలోపేతం చేసే విధంగా కార్యక్రమాలు నిర్వహించి ఎల్లప్పుడూ ప్రజలలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి పి వి పవన్ కుమార్ రెడ్డి, టిడిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బావిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం



అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని ముక్కడం పల్లి గ్రామం సమీపాన కోడిపల్లి చెరువు కింద నీళ్లు ఉన్న బావిలో బుధవారం గుర్తుతెలియని మృతదేహం లభ్యమయింది. గ్రామస్తులు పోలీసులు తెలిపిన కథనం మేరకు ముక్కడంపల్లి గ్రామంలోని రామకృష్ణ ప్ప కు చెందిన వ్యవసాయ బావిలో గుర్తుతెలియని మృతదేహం కనిపించింది. దీంతో పోలీసులకు సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు చీకటి పడడంతో శవాన్ని బావిలో నుండి బయటకు తీయలేకపోయారు. మృతుడు బోర్లా పడి నల్లరంగు ప్యాంటు, బ్లూ కలర్ డిజైన్ షర్టు ధరించాడని ఎవరికైనా మృతుని వివరాలు తెలిస్తే అగళి పోలీస్ స్టేషన్ నంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

## 19న మడకశిరలో జాబ్ మేళా!!

పుట్టపర్తి. మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (APSSDC) ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి జిల్లాలోని మడకశిరలో ఎస్ వై టి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఈనెల 19న జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి హరికృష్ణ పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో మొత్తం 11 కంపెనీలు పాల్గొంటున్నాయని,దాదాపు 500 ఉద్యోగాల కొరకు అవకాశాలు కల్పించటం జరుగుతుందన్నారు. పదవ తరగతి, ఇంటర్, డిప్లమా, డిగ్రీ, పీజీ అర్హత కలిగిన, 18–35 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న అభ్యర్థులు హాజరు కావచ్చునన్నారు. అభ్యర్థులకు నెలకు రు.15,000– రు.25,000 వరకు జీతం లభిస్తుందనీ, ఉద్యోగావకాశాలు పెనుకొండ, కడప, పాలసముద్రం, అనంతపురం, బెంగళూరు ప్రాంతాలలో ఉంటాయన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు కింది లింక్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. http://naipunyam.ap.gov.in/user-registration మరిన్ని ఇతర వివరాల కొరకు సంప్రదించండి: 9966682246 కావున అర్హత కలిగిన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోగలరని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలియజేశారు.

## జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షుడుగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు నియామకంపై టిడిపి నాయకులు హర్షం



నల్లమాడ, మేజర్ న్యూస్ : సత్యసాయి జిల్లా తెదేపా నూతన అధ్యక్షుడుగా మడకశిర శాసనసభ్యుడు ఎమ్మెస్ రాజును ఎంపిక చేయడం పట్ల బుధవారం మండల కేంద్రంలోని స్వాతి క్లినిక్ నందు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఎంపిక పట్ల మండల తెలుగు దేశం నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు స్వీట్లు పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మెంబర్ నాగ భూషణంనాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేస్తుందని సామాన్య కార్యకర్తలను ఎమ్మెల్యే, ఎంపీలుగా చేసిన ఘనత కేవలం తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని పార్టీకి కష్టకాలంలో ఎన్నో పోరాటాలు చేసి కార్యకర్తలకు అండగా నిలిచి వారు చేసిన సేవకు ప్రతిఫలంగానే సత్యసాయి జిల్లా అధ్యక్షున్ని అయ్యేలా తెదేపా పార్టీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కష్టపడిన వారిని గుర్తించి పదవులకు ఎంపిక చేయడం వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కోఆర్డినేటర్ కోట్ల మంజురెడ్డి, మహేశ్వర్ రెడ్డి, అరవింద్ బాబు,ఎం రవికుమార్, ఏఎల్ నరసింహులు, పి ప్రసాద్ బాబు, ఆటో యూనియన్ అధ్యక్షులు కేశవ, పూల రామయ్య, అశోక్ కుమార్, పాపారాయుడు, వి లక్ష్మీనారాయణ, దామోదర, జి కేశవరెడ్డి, అమర్నాథ్ , నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర పెన్షనర్స్ డే



హిందూపురం మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలోని వాల్మీకి కళ్యాణ మండపం నందు బుధవారం పెన్షనర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 75 సంవత్సరములు వయసుగల పెన్షనర్స్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసులు, కార్యదర్శి ఓబులేసు మాట్లాడుతూ పెన్షనర్ల కు మంచి సర్వీస్ అందిస్తున్నామని ఫ్యామిలీ పెన్షనర్లకు పెన్షన్లు మంజూరు చేయించుకున్నామని తెలియజేశారు.

## పశువుల దాణా పంపిణీ చేసిన జడ్పీటీసీ ఉమేష్



అగళి మేజర్ న్యూస్: స్థానిక పశు వైద్యశాల కార్యాలయం లో బుధ వారం పాడి రైతులకు జడ్పిటిసి ఉమేష్ ఆధ్వర్యంలో పశువులకు దాణా పంపిణీ చేశారు. ఈ సం దర్భంగా జడ్పిటిసి ఉమేష్ మాట్లా డుతూ మండలంలోని పాడి రైతులను ఆదుకోవాలన్న సంకల్పంతో ప్రభుత్వం సబ్సిడీ తో పాడి పశువులకు దాణాను పంపిణీ చేస్తుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పిటిసి ఉమేష్, ఎంపీపీ రేణుక కామరాజు, కన్వీనర్ తిప్పేస్వామి, నాయకులు లింగరాజు, భూతరాజు పాల్గొన్నారు.

## ప్రతిభ చూపిన శ్రీ జ్ఞానసాయి స్కూల్ విద్యార్థులు

### విద్యార్థులను అభినందించిన ఎస్సై మల్లికార్జున రెడ్డి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ జ్ఞానసాయి హైస్కూల్ నందు 9వ తరగతి చదువుతున్న షరణి గుంటూరులో 12,13,14 న జరిగిన 69 వ రాష్ట్ర ఎస్ జి ఎఫ్ ఐ గేమ్స్ లో ఫెన్సింగ్ లో తృతీయ స్థానం సాధించి బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకుంది. అలాగే అనంతపురం నగరం ఆర్డిటి స్టేడియం నందు 14న జరిగిన 5వ ఏపీ స్టేట్ డాన్స్ స్పోర్ట్ ఛాంపియన్షిప్ 2025 లో సబ్ జూనియర్స్ డ్యూయెట్ విభాగంలో 4వ తరగతి చదువుతున్న శ్రీ జ్ఞానసాయి విద్యార్థులు నిషి,నిధి స్టేట్ ఫస్ట్ సాధించి గోల్డ్ మెడల్ సాధించారని కరస్పాండెంట్ క్రిష్ణ మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సంద ర్భంగా విద్యార్థులకు ఏర్పాటు చేసిన అభినందన సభకు ఎస్ఐ మల్లికార్జున రెడ్డి హాజరయ్యారు. ఇన్స్పెక్టర్ మల్లికార్జున రెడ్డి విద్యార్థులు అభినందించి, సన్మానించారు. విద్యార్థులకు ప్రస్తుత సమాజంలో విద్యార్థులు, యువతపై జరుగుతున్న అవాం ఛనీయ ఘటనలపై అవగాహన కల్పించి జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

## పదవ తరగతిలో మంచి ఫలితాలను సాధించాలి...

### ధర్మవరపు మురళి విద్యార్థులకు యు టి ఎఫ్ ఉచిత మోడల్ పేపర్స్ ను అందజేసిన ఎమ్మెల్యే సోదరుడు...



రామగిరి మేజర్ న్యూస్: రాబోయే పదవ తరగతిలో మంచి ఫలితాలను తీసుకురావాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ సోదరుడు ధర్మవరపు మురళి పేర్కొన్నారు. బుధవారం రామగిరి మండలం నసనకోట ఉన్నత పాఠశాల నందు...30మంది 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు యూటీఎఫ్ ఉచిత మోడల్ పేపర్స్ ను ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ సహకారంతో ధర్మవరపు మురళి ఈ మోడల్ పేపర్స్ ను అందించడం జరిగినది.. ఈ సందర్భంగా విద్యార్థులు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మరియు ధర్మవరపు మురళి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి, పాఠశాల ఉపాధ్యాయులు బండారు మల్లికార్జున, మురళీధర్ రెడ్డి,రాజేశ్వరి, సుకన్య, ప్రవీణ, పీడీ నాగార్జున మరియు టిడిపి నాయకులు సుధాకర్, ప్రసాద్,శ్రీనివాసులు, పాల్గొనడం జరిగినది..

## టిడిపి మండల కమిటీ కన్వీనర్‌గా మల్లెం శ్రీరాములు నాయుడు ఎంపిక



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గా మల్లెం శ్రీరాములు నాయుడు, కో కన్వీనర్ గా మేకలచెరువు రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రామానుజులను నియమిస్తూ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ నాయుడు తెలిపారు. తమపై నమ్మకం ఉంచి తమను నియమించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. వచ్చే రోజుల్లో మండలంలో టిడిపి పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధిని ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు.

# ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**డా ఫైరోజా బేగం**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని పలు వార్డులలో గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఫై రోజా బేగం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వీరు ఉదయం 10గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు సుదీర్ఘ పరిశీలన చేస్తూ ఎన్నో విషయాలను సంబంధిత అధికారులకు సిబ్బందికి వారు తెలియజేశారు. తొలుత డిప్యూటీ డిఎంహెచ్వో కార్యాలయంలో ఇన్చార్జ్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చెన్నారెడ్డి తోనూ, అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరిటెంట్ తిప్పేంద్ర నాయకుతో పట్టణ ప్రజల ఆరోగ్య విషయాలు, పట్టణంలోని ఆరోగ్య పరిస్థితిపై వారు ఆరా తీశారు. అదేవిధంగా ఈ నెల 21వ తేదీన జరగబోయే పల్స్ పోలియో కార్యక్రమంలో వారు ప్రణాళిక ప్రకారం నిర్వహిస్తున్న వాటిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ధర్మవరం పట్టణంలో స్క్రిప్ టైపస్ వ్యాధి ఇప్పటికే ఇద్దరికీ సోకిందని, వాటికి సంబంధించిన వైద్యం కూడా అందుతోందని తెలిపారు. కానీ ఈ వ్యాధిపై ప్రజలకు వాడవాడలా తప్పక అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. కొత్తపేటలోని బిసి బాలుర సంక్షేమ హాస్టల ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ మధ్యాహ్న భోజన పథకం, ఆరోగ్య పరిస్థితి, పరిసరాల పరిశుభ్రతను స్వయంగా పరిశీలించారు. అదేవిధంగా గాంధీనగర్, ఎల్సికేపురం పట్టణ ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు లేకపోవడంతో, త్వరలోనే నియామకాన్ని చేపడతామని, అంతవరకు ఇంచార్జ్ వ్యవస్థను కొనసాగిస్తామని తెలిపారు. పట్టణ ఆరోగ్య కేంద్రాలలోనూ, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ఓపి ఎంతవరకు వస్తుంది, మందులు ఏమైనా కొరత ఉన్నాయా, ఆసుపత్రి సమస్యలు ఏవైనా ఉన్నాయా అన్న వాటిపై సంబంధిత అధికారులతో చర్చించి తొందర్లోనే పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చెన్నారెడ్డి, అర్బన్ వైద్యాధికారులు, సబ్ యూనిట్ ఆఫీసర్, అర్బన్ ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ, ఉద్యాన పంటలలో అధునాతన సాగు పద్ధతులు పాటించాలి

**జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ**

ఉరవకొండ, మేజర్ న్యూస్ : వ్యవసాయ, ఉద్యాన పంటలలో అధునాతన సాగు పద్ధతులు పాటించేలా రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ రైతు సేవా కేంద్రం సిబ్బందికి తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో అధునాతన వ్యవసాయ పద్ధతులపై వ్యవసాయ సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా డీఈవో ఉమామహేశ్వరమ్మ, ఏపీ ఎమ్ఐపి పిడి రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు చెన్నరాయుడు, మల్లికార్జున, యుగంధర్, లక్ష్మీనరసింహులు అవగాహన కల్పిస్తూ వేరుశనగ, కంది, మొక్కజొన్న, వరి పంటలలో సమగ్ర యాజమాన్య పద్ధతులు పట్ల అవగాహన కల్పించారు. తెగుళ్లు, చీడపీడల వలన పంటలకు కలిగే నష్టాలు, వాటి నిర్మూలనకు అనుసరించాల్సిన నివారణ చర్యలను వివరించారు. ఏపీ ఎంఎస్ యాప్ పై అవగాహన కల్పించారు. శనగ, కంది, మొక్కజొన్న, మిరప, వరి తదితర పంటలలో చీడపీడల, తెగుళ్లు నివారణ చర్యల పై దిశా నిర్దేశం చేశారు. ఎన్ బి ఈ జి 1267 అనే పప్పు శనగ విత్తనం వేరు కుళ్ళు తెగులు, ఎండు తెగులు తట్టుకుంటుందని, అధిక దిగు దిగుబడి ఇస్తోందని గుర్తు చేశారు. కోరమండల్ కంపెనీ నానో యూరియా, నానో డి ఏ పి రైతులు వినియోగించేలా రైతుల్లో వ్యవసాయ సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. డీఈవో ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ నానో డీఏపీ, నానో యూరియా పట్ల రైతులలో



అవగాహన కల్పించి, వారు వినియోగించేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఈ పంట నమోదు పకడ్బందీగా చేపట్టాలని, వరి, కంది, మొక్కజొన్న పంటలలో పంట కోత ప్రయోగాలను పూర్తిచేయాలని వ్యవసాయ సిబ్బందికి సూచించారు. ఏపీ ఎంఏపి పిడి రఘునాథ్ రెడ్డి స్పిన్కర్, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలపై ఉన్న సబ్సిడీలను వివరించి, నిర్దేశిత సమయానికి ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని రైతుసేవ కేంద్రం సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ డివిజన్ మండల వ్యవసాయ అధికారులు రామకృష్ణుడు, హెచ్. పెన్నయ్య, మధుకర్, ఏఈఓ లు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసి టిడిపిలోకి చేరాను

**- దొన స్వామి**

**సొంత పార్టీ నాయకులపై నెమలి మాంసం పెట్టి**
**కేసులు పెట్టించిన ఘనత వైసీపీకి దక్కింది**
**టిడిపి బలోపేతానికి కృషి చేస్తా**
**ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా - ఎమ్మెల్యే సురేంద్రబాబు**

కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : నియోజకవర్గ అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబును చూసి వైసీపీ నుండి టిడిపిలోకి చేరామని దొనస్వామి, వేపులపర్తి ఎంపీటీసీ నాగభూషణ, కనుకూరు రవి పోలేపల్లి వద్దే తిమ్మప్ప బొబ్బర్లపల్లి ఆనంద్ పేర్కొన్నారు. ప్రజా వేదికలో వైసీపీ నుండి ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం తీర్థం బి సి సామాజిక వర్గానికి చెందిన పలువురు నాయకులను టిడిపి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ సందర్భంగా దొన స్వామి మాట్లాడుతూ 30 ఏళ్లుగా కాంగ్రెస్ వైసీపీ పార్టీలో పని చేసిన, తమకు పార్టీలో సరైన గౌరవం ఇవ్వక, ఇంచార్జ్ పక్కా వారి మాటలు చెప్పేవారికి పదవులు ఇవ్వడం పార్టీ కోసం పనిచేసిన మమ్మల్ని తిరస్కరించడం బాధాకరమన్నారు. కళ్యాణదుర్గం అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబుకు ఆకర్షితులై తెలుగు దేశం పార్టీలోకి చేరామన్నారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే సురేంద్రబాబు నాయకత్వం బలపరచడానికి శక్తివంచనీయ లేకుండా కృషి చేస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలోనే విచ్చలవిడిగా మద్యం, నాసిరకం మద్యం సరఫరా చేసి, ఎంతోమంది అభాగ్యులకు మరణానికి వైసీపీ ప్రభుత్వమే కారణమన్నారు. ఒక వ్యవసాయ కుటుంబానికి చెందిన దొనస్వామి పొలంలో నెమలి మాంసం పెట్టించి, కేసులు పెట్టి జైల్లో పెట్టించి, వారి కుటుంబ సభ్యులను హింసించిన ఘనత మీ మాజీమంత్రి ఉషశ్రీ చరణ్ అని విమర్శించారు. త్వరలో రాబోయే స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాలు విజయం సాధించేల ప్రతి ఒక్కరూ పనిచేయాలని కార్యకర్తలకు నాయకులకు ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. అనంతరం పట్టణంలో భారీ బైక్ ర్యాలీతో ప్రజా వేదిక దగ్గరకు వెళ్లి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గోళ్ళ వెంకటేశులు, మున్సిపల్ చైర్ పర్సన్ తలారి గౌతమి, సోమశేఖర్, మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ లక్ష్మీదేవి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.







జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# సమగ్ర అభివృద్ధి సాధించే విధంగా ప్రణాళికలు పటిష్టంగా అమలు

**జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్**



పుట్టపర్తి. మేజర్ న్యూస్: – శ్రీ సత్యసాయి జిల్లా అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించే విధంగా 2047 విజన్ ప్రణాళికలను పటిష్టంగా అమలు చేసే విధంగా కృషి చేస్తున్నట్లు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వివరించారు. బుధవారం ముఖ్యమంత్రి అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరుగుతున్న 5వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశాలు, ఆశయాల మేరకు సుపరిపాలన, సుస్థిరాభివృద్ధి, జీఎస్డీపీ లక్ష్యాలు, కీ పార్ఫెమెన్స్ ఇండికేటర్లు, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలలో లక్ష్యం మేరకు వందశాతం ప్రగతి సాధనకు కృషి చేయడం జరుగుతుందని వివరించారు. పర్యాటకాభివృద్ధిలో భాగంగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గత నవంబర్ 16 నుంచి 23 వరకు రాష్ట్ర పండుగగా ప్రకటించిన భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలను రాష్ట్ర ముఖ్యమంత్రి,మంత్రుల బృందం మరియు ఉన్నతాధికారుల స్వీయ పర్యవేక్షణలో ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని ఘనంగా వేడుకలను నిర్వహించడం జరిగిందన్నారు. శతజయంతి ఉత్సవాలలో దాదాపు 8.50 లక్షల మంది పాల్గొన్నారని, శ్రీ సత్యసాయి జిల్లా కీర్తిని ప్రపంచానికి చాటడంలో ముఖ్యమంత్రి అందించిన సహకారానికి ధన్యవాదాలు తెలియ జేస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం జన సమర్థం పోర్టల్ ప్రారంభించిందని, అందులో ఒకసారి రైతు ఈకేవైసీ పూర్తి చేసుకుంటే వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధకం, సూర్యఘర్ తదితర ప్రభుత్వ పథకాలపై ఏ రుణం మంజూరు చేయాలన్న ఒకటే ఫ్లాట్ ఫారం నుంచి మంజూరు చేయడానికి వీలవుతుందని, దరఖాస్తును ట్రాక్ చేయడానికి కూడా అవకాశం ఉంటుందని, డిజిటల్ అప్రూవ్ ఉంటుందని వివరించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో కూడా అమలు పరిచే విధంగా పరిశీలన చేయాలని ముఖ్యమంత్రికి కలెక్టర్ విన్నవించారు. ప్రభుత్వ అమలు చేస్తున్న వివిధ పథకాలలో ప్రజాసానుకుల అవగాహన పెంచేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా సమగ్ర అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, అమలు చేయాల్సిన ప్రణాళికలు, కార్యాచరణ కార్యక్రమాలపై కలెక్టర్ ముఖ్యమంత్రికి సమగ్రంగా వివరించారు.

# గాంధీజీ పేరు మార్పుతో మోడీ ఉన్మాద చర్యలు

**ఉపాధి పథకం చట్ట సవరణతో నిర్వీర్యం**
**22న రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమం**
**ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు బి కేశవరెడ్డి**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పథకాల మార్పుతో ఉన్మాదం తలపించేలా వెర్రి తలలు వేస్తోందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు బి. కేశవరెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గాంధీజీ పేరు మార్చాలని చూడటం దుర్మార్గపు చర్యగా పేర్కొన్నారు. ఈ పథకానికి రోజ్గార్ అండ్ అజీవికా మిషన్ ( రాం – జీ ) పేరు పెట్టి గాంధీజీని అవమానించాలన్న కుట్రగా విమర్శించారు. దేశంలో ఏ సమస్యలు లేనట్లుగా ఈ తరహా పేర్లను మార్చడం వల్ల ఖర్చు తప్ప, వచ్చే లాభమేమిటని సూటిగా ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించి కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన సవరణ బిల్లును చూస్తే అది కేవలం పేరు మార్చడానికి ఉద్దేశించినది కాదన్నారు. పూజ్య బాపు గ్రామీణ రోజ్ ఘర్ యోజన పేరుతో చేసిన సవరణ చాలా ప్రమాదమైందని గుర్తు చేశారు. ఇది ఉద్దేశపూర్వకంగా మహాత్మా గాంధీ పేరు తొలగించడమేనని పేర్కొన్నారు. ఈ దేశ మాజీ ప్రధానుల మీద బిజెపికి ఎందుకంత కోపమో అని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు గ్రామీణ పేదలు అనుభవిస్తున్న ఉపాధి హామీ చట్టం కల్పించిన హక్కు రద్దవుతోందని తెలిపారు. 100 రోజుల పని దినాన్ని 125 రోజుల పని దినాలుగా పెంచుతూ చేసిన నిర్ణయం మంచిదే అయితే ఇప్పటివరకు జాతీయ స్థాయిలో కుటుంబానికి 100 రోజుల పని దినాలు గ్యారెంటీగా కల్పించాల్సి ఉండగా సగటున 50 పని దినాలను కేంద్ర ప్రభుత్వం కల్పించలేక పోయిందన్నారు. దీంతో వేలాది కూలీలు వలసలు వెళ్లిపోయారని తెలిపారు. వ్యవసాయ కూలీలు, పేద మధ్యతరగతి రైతులు, పట్టణ శ్రామికులకు అణువుగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని తొలగించడం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఈ పేర్ల మార్పిడి నిర్ణయాన్ని విరమించి, ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపైన, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎంబి చెన్న రాయుడు, సిపిఐ సీనియర్ నాయకులు గన్నే మల్లేష్, పురిడి తిప్పయ్య, వజ్రకరూరు మండల కార్యదర్శి దూదేకుల అసిన్ తదితరులు పాల్గొన్నారు.

# గోరంట్ల మండలంలోని అంగన్వాడీ కేంద్రాల్లో సామాజిక వేడుకలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని అంగన్వాడీ సెంటర్లలో మూడవ బుధవారం నిర్వహించే సామాజిక వేడుక అన్ని అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా గోరంట్ల పట్టణంలోని గోరంట్ల 3 మరియు రాజీవ్ కాలనీ 2 అంగన్వాడీ సెంటర్లలో సూపర్వైజర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆ సెంటర్లలో గర్భవతి ఆహ్వానం మరియు అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గర్భవతులు, బాలింతలు, తల్లులు అందరినీ పిలిపించి ఐసిడిఎస్ లో అంగన్వాడీ సెంటర్లలో అందించే సరుకులు వాటిలో ఉండే పోషక విలువలపై అవగాహన కల్పించారు. గర్భవతులు, బాలింతలు, పిల్లలు అనీమియా బారిన పడకుండా ప్రభుత్వం చాలా ఖర్చు చేసి అంగన్వాడి సెంటర్ల ద్వారా బియ్యం పప్పు నూనె బాల సంజీవిని కిట్టు అనగా రాగిపిండి, అటుకులు, చిక్కి, ఖర్జూరం బెల్లం, గుడ్లు, పాలు బాలామృతం అందజేస్తుంది. ఇవి లబ్ధిదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ఈ పౌష్టికాహారం వృధా చేయకుండా లబ్ధిదారులందరూ తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం చేపట్టిన ఈ పథకాలు దుర్వినియోగం కారాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కృష్ణవేణి, మనోహరమ్మ అంగన్వాడి సహాయకురాలు మేఘన పాల్గొన్నారు.

# యూటిఎఫ్ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాలకు మోడల్ పేపర్ల వితరణ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎంతో ఉపయుక్తమైన ఎస్ఎస్సి మోడల్ పేపర్లను యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వి అర్జున్ మరియు యు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఓబులపతి, శివరుద్రప్ప, మొహమ్మద్ రఫీ, మారుతి ప్రసాద్ ఆర్థిక సహకారంతో బుధవారం ఉచితంగా ఇవ్వడం జరగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏంఈఓ 2 హరికృష్ణ, ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏంఈ ఓ 2 హరికృష్ణ చేతుల మీదుగా ఎస్ ఎస్ సి మోడల్ పేపర్స్ విడుదల చేయడం జరగింది. ఈ సందర్భంగా ఏంఈ ఓ హరికృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఒక మంచి కార్యక్రమం చేయడం అభినందించదగ్గ విషయం అని తెలిపారు. యూటీఎఫ్ మండల జిల్లా కార్యదర్శి అర్జున్ మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా మండల వ్యాప్తంగా యూటీఎఫ్ మోడల్ పేపర్లను ఉచితంగా అందించాము అని, కానీ ఈ సంవత్సరం గొప్ప సంకల్పంతో బెలుగుప్ప మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 400 మంది విద్యార్థులకు 32,000 వేల రూపాయల విలువ చేసే ఎస్ ఎస్ సి మోడల్ పేపర్లను దాతల సహకారంతో ఇవ్వడం స్ఫూర్తి దాయకం అని తెలిపారు. మండలంలోని ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఈ మెటీరియల్ శ్రద్ధగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలకు ఎస్ఎస్సి మోడల్ పేపర్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల యూటీఎఫ్ అధ్యక్షుడు ఓబులపతి పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దర్గా ఆవరణంలో దుర్వాసన





**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండలం దర్గా హొన్నూర్ గ్రామంలో వెలిసిన పవిత్రమైన పుణ్యక్షేత్రం దర్గా ఆవరణంలో దుర్వాసన కంప కొడుతున్న పట్టించుకోనే నాథుడే కరువయ్యారు. ప్రతి రోజు దర్గాకు కర్ణాటక, ఆంధ్ర రాష్ట్రాల నుంచి భక్తులు దర్గాకు వచ్చి ప్రార్థనలు చేసుకుని వెళుతున్నారు. అలాంటి దర్గాలో కనీసం పరిశుభ్రతను పాటిస్తామని కూడా కమిటీ సభ్యులు పట్టించుకోవడం లేదు. దర్గా వెనుక భాగాన మురికి నీరు నిల్వ ఉండి దోమలకు నిలయంగా మారాయి. దర్గాకు ఆదాయం వస్తున్న పరిశుభ్రతను పాటించడంలో పూర్తిగా వైఫల్యం చెందారు. వచ్చే భక్తులకు పరిశుభ్రతను పాటించి దోమలు నివారించవలసిన అవసరం ఉంది. ఇప్పటికైనా దర్గా ఆవరణములో పరిశుభ్రతను పాటించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె కిష్టప్ప**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఉరవకొండ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కృషి చేస్తోందని సంఘం అధ్యక్షులు కె కిష్టప్ప, కార్యదర్శి ఎన్ వెంకటస్వామి, కోశాధికారి ఎన్ నారాయణ తెలిపారు. బుధవారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనము నందు ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల జాతీయ దినోత్సవాన్ని అధ్యక్షులు కె. కిష్టప్ప అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులు ఉప ఖజానా అధికారి కె నాగేంద్రబాబు, ఎస్బిఐ మేనేజర్ కే. సుధాకర్, ఎస్బిఐ బజార్ బ్రాంచ్ మేనేజర్ డి షాజహాన్ బాబుతో కలిసి పతాకావిష్కరణ కావించారు. అనంతరం ట్రెజరర్ ఎన్. నారాయణ ఆర్థిక నివేదిక వివరాలు వెల్లడించగా, విశ్రాంత ఉద్యోగులు తమ ఆమోదం తెలిపారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా సంపూర్ణమైన ఆరోగ్యాన్ని కలిగి ఉండాలని ఆకాంక్షించారు. తదుపరి 70 సంవత్సరాలు నిండిన విశ్రాంత ఉద్యోగులను జ్ఞాపికలు అందించి, శాలువలతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. గ్రామపంచాయతీ విశ్రాంత ఉద్యోగి పి. నబీసాబ్ ఆయన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం విశ్రాంత ఉద్యోగులకు విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విడపనకల్ మండల పరిషత్ ఏవో భాస్కర్ బాబు, వజ్రకరూర్ పిహెచ్సి మండల ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్ విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం విశ్రాంత ఉద్యోగులు పోతప్ప, చౌడప్ప, దివాకర్ తదితరులతో కలిసి నూతన కాలమని 2026ను ఆవిష్కరించారు.

# జిల్లా టిడిపి అధ్యక్షులుగా కాలవ శ్రీనివాసులు ఎంపిక పట్ల హర్షం



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా టిడిపి జిల్లా అధ్యక్షుడిగా కాలువ శ్రీనివాసులు ఎంపిక పట్ల టిడిపి సీనియర్ నాయకుడు కేపీ వన్నూరు స్వామి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో టిడిపి మరింత బలోపేతం అవుతుందని, కాల్వ శ్రీనివాసులు పట్ల పార్టీలో మంచి గుర్తింపు ఉండడంతో ఈయనను జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేశారు అన్నారు.

# స్వదేశీ వస్తువుల వినియోగంతో దేశాభివృద్ధి సాకారం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : వికసిత్ భారత్ సాధనకు ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులను వినియోగిస్తూ, వాటిని ప్రోత్సహించాలని బిజెపి జిల్లా కార్యదర్శి కవితాశర్మ, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు దగ్గుబాటి సౌభాగ్య అన్నారు. బిజెపి ఆధ్వర్యంలో ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ లో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు బుధవారం పట్టణములో స్వదేశీ వస్తువుల ప్రోత్సాహంపై విస్తృత అవగాహన కల్పించారు. పట్టణంలోని వ్యాపార సంస్థలు, నివాస గృహాలు, హోటల్లో వద్దకు వెళ్లి ప్రతి ఒక్కరు స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. స్వదేశీ ఉత్పత్తుల వినియోగానికి సంబంధించి స్టిక్కర్లను బహిరంగ ప్రదేశాల్లో అతికించారు. దేశ ఆర్థిక అభివృద్ధి సాకారం అవుతుందని, ప్రతి ఒక్కరూ స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం తమ వంతు బాధ్యతగా భావించాలని బిజెపి జిల్లా కార్యదర్శి కవితా శర్మ, బిజెపి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు దగ్గుబాటి సౌభాగ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జడ్పీ గోపాల్, దగ్గుబాటి శ్రీరాములు, సంధి రెడ్డి నారాయణస్వామి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొల్లన గుడ్డంలో ప్రజా దర్బార్



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాళ్ మండలం బొల్లన గుడ్డం గ్రామంలో బుధవారం తహసిల్దార్ సి మునివేలు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఇచ్చిన వివిధ ఫిర్యాదులను విచారణ చేపట్టారు. గ్రామంలో కొన్ని ప్రజలు ఇచ్చిన అర్జీలను స్వీకరించారు. ప్రజలిచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ లో ప్రతి అర్జీని గ్రామాలకు వెళ్లి విచారణ చేపట్టి పరిష్కారం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో నరసింహమూర్తి, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలను ఈవీఎంల ద్వారా నిర్వహించాలి

**- లోక కళ్యాణ్ ప్రజా సాక్షి సమితి రాష్ట్ర అధ్యక్షులు సుబ్బరాయుడు.**






**మడకశిర, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు న్యాయబద్ధంగా ఐదు సంవత్సరాలకు ఒకసారి జరగడంలేదని,జరిగిన ఎన్నికలు ప్రజలకు ఉపయోగపడడం లేదని లోక కళ్యాణ్ ప్రజా సాక్షి సమితి రాష్ట్ర అధ్యక్షులు సుబ్బరాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలు బ్యాలెట్ పేపర్ ద్వారా నిర్వహిస్తే అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని బ్యాలెట్ పేపర్ ను రద్దుచేసి ఈవీఎం ఓటింగ్ మిషన్ ద్వారా ప్రజలు ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించాలన్నారు. స్థానిక సంస్థలలో గెలిచిన సర్పంచులకు రాజకీయ పార్టీలకు ఎన్నికలు ఉపయోగపడుతున్నాయి తప్ప గ్రామపంచాయతీ లోని వార్డు ల అభివృద్ధి జరగడం లేదన్నారు. గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ లకు వార్డుల అభివృద్ధి చేసుకోవడానికి సర్పంచ్ ల నుండి సహకారం అందట్లేదన్నారు.. ప్రత్యక్ష ఎన్నికల ద్వారా సర్పంచులు ఎన్నుకోవడం వలన గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించ లేనప్పుడు సర్పంచ్ ను మార్చుకునే అవకాశం లేదన్నారు. పరోక్ష ఎన్నికల ద్వారా గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ల ద్వారా సర్పంచ్ ను ఎన్నుకుంటే గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరించలేని సర్పంచులు అవిశ్వాస తీర్మానం ద్వారా సర్పంచ్‌ను తొలగించి గ్రామ పంచాయతీ అభివృద్ధికి వార్డుల అభివృద్ధికి ప్రజల ప్రయోజనాల కోసం పనిచేసే సర్పంచ్ ను ఎన్నుకునే అవకాశం ఉంటుందన్నారు. తద్వారా ప్రత్యక్ష ఎన్నికలను రద్దుచేసి పరోక్ష ఎన్నికల ద్వారా సర్పంచ్ లను ఎన్నుకునే విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి అదేవిధంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ కు సూచించాలని ఈ సందర్భంగా లోక కళ్యాణ్ ప్రజా సాక్షి సమితి రాష్ట్ర అధ్యక్షులు సుబ్బరాయుడు సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ను ఆశ్రాయించారు.



## ఉపాధ్యాయుని సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలని డిఈఓ కు వినతి పత్రాన్ని అందజేసిన ఎంఈఎఫ్ నాయకులు..

**మడకశిర రూరల్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర మండలం హరేసముద్రం,లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు నరసింహమూర్తిని ఇటీవల సస్పెన్షన్ చేయడం జరిగినది.ఉపాధ్యాయునిపై ఉన్న సస్పెన్షన్ వెంటనే ఎత్తివేసి యధావిధిగా విధుల్లోకి తీసుకోవాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్,ఎం ఇ ఎఫ్,నాయకుల ఆధ్వర్యంలో కొత్తచెరువు డీఈవో కృష్ణప్పకు మెమోరండంతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగినది. వినతి పత్రాన్ని అందుకున్న డీఈవో స్పందించి ఈ విషయంపై నిజ నిర్ధారణ కమిటీ వేసి అనంతరం విధులకు తీసుకోవడం జరుగుతుందని ఎంఈఎఫ్ నాయకులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జాతీయ అదనపు కార్యదర్శి బండారు శంకర్ రాష్ట్ర కార్యదర్శి కే,భూతన్న,జిల్లా ఎంఈఓ అధ్యక్షులు ఎం రమేష్,సత్య సాయి జిల్లా ఎంఈఎఫ్ కార్యదర్శులు వి,యన్,మాలింగప్ప జి రామకృష్ణ శంకరప్ప మారుతి ప్రసాద్, మూర్తి గోవిందప్ప, ఉపాధ్యాయులు రామకృష్ణ గిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గోవులు ప్రమాదాల బారిన పడకుండా కాపాడాలని వినతి



**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణంలో నిత్యం గోవులు రోడ్డు ప్రమాదాల బారినపడి చనిపోతున్నాయని, అంతే కాకుండా ఆ గోవులు అభాగ్యులపై దాడి చేసి తీవ్రంగా గాయపరచడం జరుగుతోంది. కదిరి పట్టణంలో నంజుం డేశ్వర అనే వృద్ధుడు ఎద్దుదాడి లో తీవ్రంగా గాయపడి మరణించడం జరిగింది. నిజాంవలి కాలనీలో నాలుగు సంవత్సరాల చిన్నారిపై కుక్కలు దాడి చేసి చెవి భాగంలో తీవ్రంగా గాయపరిచింది. ఇటువంటి వరుస ఘటనల వల్ల కదిరి పట్టణ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చాలా ప్రాంతాల్లో మహిళలు , పిల్లలు , వృద్ధులు బయటకు రావాలం టానే భయపడి పోతున్నారని దీనికి ఒక శాశ్వత పరిష్కారం చూపాలనిశ్రీ ఖాద్రీ లక్ష్మీ నృసింహ సేవా సమితి తరపున కుటాల లక్ష్మణ్ కదిరి మునిసిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ కువినతి పత్రం అందజేశారు. శ్రీ వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం రోజున శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారు కొండల లక్ష్మీ నారసింహుడుగా , కాటమ రాయుడుగా వెలసిన స్తోత్రాద్రి ( కదిరి కొండ ) గిరిప్రదక్షణలో వేల సంఖ్యలో భక్తులు పెద్దయెత్తున పాల్గొంటున్న సందర్భంగా కదిరి పట్టణంలో ఉన్నటువంటి కొద్ది మంది భగవత్సే వకులు కదిరి కొండ వద్ద భక్తాదులకు అన్న ప్రసాద వితరణ చేస్తున్నారని, మీరు సహృదయంతో కదిరి కొండ వద్ద రెండు లేదా మూడు డ్రమ్ములు ఏర్పాటు చేసి ఆ చెత్తను తరలించాలని కోరారు. సమస్యలకు పరిష్కారం కోసం కృషి చేస్తామని కమిషనర్ పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.

# అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి




**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని అంగన్వా డీలకు వేతనాలు పెంచాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియే షన్ (ఏఐటీయూసీ బంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లలితమ్మ డిమాండ్ చేశారు. బుధవారం శ్రీ సత్య సాయి జిల్లా అంగన్వాడీల మొట్ట మొదటి మహా సభ కదిరి పట్టణం నందు కోనేరు ఫంక్షన్ హాల్ నందు అంగన్వాడీల మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా వచ్చి ప్రసంగించారు. లలితమ్మమాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలకు కొన్ని సంవత్సరాల నుంచి వేతనాలు పెంచలే దని, ధరలకు అనుగు ణంగా వేతనాలు పెంచాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వాలు ఆ విధంగా పెంచడం లేదని తెలంగాణలో ప్రస్తుతం 13500 ఇస్తున్న ఇక్కడ కేవలం 11500 మాత్రమే ఇస్తున్నారని, తెలం గాణలో ఇంకా పెంచేం దుకు కృషి చేస్తున్నార ని, కానీ రాష్ట్రంలో ఆ మాటే మాట్లాడటం లేదని ఇటీవల కాలం లో మూడు కార్మిక సంఘాలు ఐక్యంగా అంగన్వాడీల పోరా టాలకు పిలుపు నిచ్చాయన్నారు. ప్రభుత్వం 18 నెలలు పూర్తి కావస్తున్న ఏ సమస్య కూడా పరిష్కారం చూపలేదని ఇప్పటి కైనా అంగన్వాడీలకు వేతనాలు పెంచి సమస్యలు పరిష్కరించాలని కోరారు లేకపోతే దశలవారీగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీ యూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సురేంద్ర,ఆంజనేయులు ఉప కార్యదర్శి వెంకటేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి మధు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మలబండ ప్రభుత్వం పట్టుక్షేత్రంలో చెట్ల పైన పెంచే నాన్ మల్బరీ పురుగుల పెంపకం



**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం జమ్మలబండలో ప్రభుత్వ పట్టు క్షేత్రం శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల తో ఒరిస్సాలో రైతులు సాగు చేస్తున్న టస్సర్, అర్జున మరియు సోము, సొల్లు అను చెట్లను పరిశ్రమ శాఖ చెట్ల పైన పెంచే నాన్ మల్బరీ పురుగుల ద్వారా చెట్ల పైనే పండించుకునేందు కు పైలట్ ప్రాజెక్టు ద్వారా మొక్క లను నాటడం ద్వారా ఈ మొక్కలు మూడు సంవత్సరాలకు ఈ చెట్ల పైన పురుగు లను వదిలి పట్టు పెంచే విధంగా రైతులను ప్రోత్సహించేందుకు దీనికోసం ఉపాధి హామీ నిధుల ద్వారా ఈ చెట్ల పెంపకం ప్రోత్సాహం ఉంటుంది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ, పట్టుపరిశ్రమ జేడీ శోభారాణి, ఏ డి హనుమంత నాయక్ ఎ స్ ఓ సరోజిని ఏ పీ ఓ జగదీష్ టెక్నికల్ అసిస్టెంట్ సందీప్ సింగల్ విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప, మండల కన్వీనర్ లక్ష్మి నరసప్ప, మాజీ సర్పంచ్ శ్రీనాథ్, శివకుమార్, ఇతర ముఖ్య నాయకులు, అధికారులు మడకశిర పట్టుపరిశ్రమ సిబ్బంది, పట్టు రైతులు, ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# కొక్కంటి క్రాస్‌లో ప్రఖండ సమావేశం



**తనకల్లు, మేజర్ న్యూస్** :మండలపరిధిలోని కొక్కంటి క్రాస్ రామాలయం నందు సభ్యులతో ప్రఖండ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సమావేశంలో చర్చించిన ముఖ్య అంశాలను సభ్యులకు వివరించారు. అనంతరం తనకల్లు మండల ఖండ నూతన కమిటీని ఏర్పాటు చేశారు.నూతన కమిటీ ఏర్పాటు కార్యక్రమానికి మాజీ అధ్యక్షులు సీతక శ్రీనాథ్, కార్యదర్శి బాబ్జి, సహకారం అందించారు. ప్రఖండ అధ్యక్షులుగా సోమశేఖర్‌ను, ఉపాధ్యక్షులుగా రాజశేఖర్‌ను, కార్యదర్శిగా నవీన్ నాయుడును, సత్సంగ ప్రముఖ్‌గా మల్లికార్జునకు బాధ్యతలు అప్పగించారు. అలాగే ప్రఖండ ప్రసారప్రచార ప్రముఖ్‌గా మణికంఠ రెడ్డిని, సహకార్యదర్శిగా దండు వినోద్‌ను నియమించారు.ఈ సమావేశానికి ముఖ్య వక్తగా జిల్లా కార్యదర్శి నరేంద్ర కుమార్ హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో జిల్లా సహకార్యదర్శి ముక్తాపురం రామ్మోహన్, జిల్లా సేవ ప్రముఖ్ శ్రీనివాసులు నాయుడు, ప్రఖండ అధ్యక్షులు ప్రసాద్, ప్రఖండ సత్సంగ ప్రముఖ్ అంబూరి వెంకటరమణ రావు, కార్యదర్శి పట్నం దివాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలకు రచ్చబండ



**అమరాపురం మేజర్ న్యూస్ :** మండలంలోని 11 పంచాయతీ పరిధిలో ఉన్న పంచాయతీ కన్వీనర్లకు, పంచాయతీల ఇంచార్జిలకు, పంచాయతీ పరిధిలో వివిధ హోదాలో ఉన్న నాయకులకు, సీనియర్ నాయకులకు, ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ అధిష్టానం ఆదేశాల మేరకు ఈనెల 21వ తేదీన మాజీ ముఖ్య మంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా ఆయా పంచాయతీ పరిధిలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి, రచ్చబండ కార్యక్రమంలో జన్మదిన కార్యక్రమాన్ని నిర్వహించి అదే రచ్చబండలో రెండు తీర్మానాలను రాయాలి 1. ప్రభుత్వం మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఒక తీర్మానం 2. ఆ పంచాయతీ పరిధిలో ఉన్న కూటమి ప్రభుత్వం అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తూ ఆ పంచాయతీలో సమస్యలు, ఈ రెండు తీర్మానాలను రాయాలని, ఈ జన్మదిన కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ప్రతి ఒక్కరిని పేరుపేరునా కోరుచున్నట్లు వైకాపా మండల కన్వీనర్ తిలోక్నాథ్ కోరారు.



## ఘనంగా మండల స్థాయి విజ్ఞాన ప్రదర్శన

**అగళి మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మండలస్థాయి విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. ఇందులో భాగంగా ముగ్గురు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికైనారు. మండలస్థాయి విజ్ఞాన ప్రదర్శనను జడ్పీటీసీ ఉమేష్ ప్రారంభించారు.ఏపీ మోడల్ స్కూల్,ఇనగలూరు, పి. బ్యాడిగేర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు విద్యార్థులు ఎంపికైనారు.వారికి బుక్కపట్నం లో ఈనెల 20 న జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఎం ఇ ఓ లు కృష్ణమూర్తి రాజు, చంద్రశేఖర్ నాయుడు తెలిపారు.ఈ కార్యక్రమానికి జడ్పీటీసీ,, ఎంపీటీసీ, గ్రామ సర్పంచ్,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శివరాములు ఎంఇఓ 1, ఎంఇఓ 2 ,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు.మోడల్ స్కూల్, కేజీబీవీ ప్రిన్సిపాల్ విజయకుమారి, నాగరత్నమ్మ లు, ఆర్ జి పల్లి టీచర్ కా టప్ప బహుమతులు ప్రధానం చేశారు.

## మృతులకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కాపు



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం పట్టణంతో పాటు మండలంలో అనారోగ్య కారణాల రీత్యా మృతి చెందిన మూడు కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే, భారతీయ జనతాపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి పరామర్శించి, నివాళులర్పించారు. రాయదుర్గం పట్టణానికి చెందిన వాల్మీకి పవన్ కుమార్ తల్లి చిక్కమ్మ అనారోగ్య కారణాల రీత్యా మృతి చెందారు. అలాగే 22వ వార్డుకి చెందిన హరిజన లక్ష్మక్క కూడా అనారోగ్యంతో మృతి చెందారు. ఈ రెండు కుటుంబాలను పరామర్శించి, హరిజన లక్ష్మక్క కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. మండలంలోని ఆయతపల్లి గ్రామానికి చెందిన కాపు మాధవరెడ్డి సోదరుడు కనకరెడ్డి మృతికి కూడా నివాళులర్పించి, ఆయా కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట భాజపా నాయకులు డి.హీరేహాళ్ మాజీ మండల కన్వీనర్ ఎం. వన్నూరు స్వామి, కళ్యం సురేష్, కళ్యం నాగరాజు, కౌన్సిలర్లు డిష్ గోవిందు, పెద్ద వన్నూరప్ప, నాయకులు డాక్టర్ మల్లికార్జున, జకాతి కృష్ణ తదితరులు ఉన్నారు.



## క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం

కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్: స్థానిక శ్రీ వివేకానంద పబ్లిక్ స్కూల్, పట్టణం లో బుధవారం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పాఠశాల కరెస్పాండెంట్ కె. సంగప్ప క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కె. సంగప్ప మాట్లాడుతూ విద్యార్థుల్లో సమయపాలన, క్రమశిక్షణ, బాధ్యతాభావం పెంపొందించడంలో క్యాలెండర్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. విద్యతో పాటు విలువల ఆధారిత విద్య అవసరమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సి. విశ్వనాథ్, కరెస్పాండెంట్ సునీత సంగప్ప, అకడమిక్ డైరెక్టర్ కె. నరసింహాచారి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సి. తిప్పేస్వామి, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలకు పాస్టర్లను ఆహ్వానించిన ఎమ్మెల్యే జేసీ



తాడిపత్రి, మేజర్ న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 22న జరిగే క్రిస్మస్ వేడుకలకు పట్టణంలోని 50 మంది పాస్టర్లను ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా క్రైస్తవ సంఘ పెద్దలు కలిసి బుధవారం పాస్టర్లకు ఆహ్వాన పత్రిక, ఒక జత బట్టలు అందజేసి హాజరు కావాలని ఆహ్వానించారు. అలాగే జెసి ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రేమ విందులో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపికౌన్సిలర్లు విజయ్ కుమార్, సురేష్, బింగి ప్రభాకర్,పాస్టర్స్ రఘునాథ్ శెట్టి, యోషేప్, సామియేల్, ప్రకాష్, రఘు క్రైస్తవ సంగం నాయకులు పావురాల శీనా, జాన్సన్, వినోద్ పాల్గొన్నారు.

## వైయస్ జగన్ ను కలిసిన మహమ్మద్ ఆసిఫ్



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని వైఎస్ఆర్సిపి మైనార్టీ విభాగం నగర ఉపాధ్యక్షులు మహమ్మద్ ఆసిఫ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న రాజకీయ పరిస్థితులు ఇటీవల కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలపై కేసులు పెట్టిన విషయాన్ని వైఎస్ జగన్ దృష్టికి వైసీపీ మైనార్టీ విభాగం నగర ఉపాధ్యక్షులు మహమ్మద్ ఆసిఫ్ తీసుకెళ్లారు. అనంతరం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులకు వైఎస్ జగన్ తెలియజేశారు. అక్రమ కేసులకు ఎవరు భయపడద్దని, ధైర్యంగా పనిచేయాలని వైఎస్ జగన్ సూచించారు.

## దుర్గంలో విచ్చలవిడిగా కల్తీకల్లు

### కల్లు ప్రియులకు ఏర్పడనున్న నిశబ్దముప్పు

### మామూళ్ల మత్తులో జోగుతున్న ఎక్సైజ్ అధికారులు

### బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు

రాయదుర్గం, మేజర్ న్యూస్ : జిల్లాలో ఎక్కడా లేనివిధంగా రాయదుర్గం నియోజకవర్గంలో కల్తీకల్లు విచ్చలవిడిగా అమ్ముతున్నారని, కల్తీకల్లు తాగుతున్న కల్లు ప్రియులకు నిశబ్ద ముప్పు ఏర్పడుతున్నా, ఎక్సైజ్ అధికారులు మాత్రం మామూళ్ల మత్తులో జోగుతున్నారని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాయలసీమ ఇంచార్జి చిందనూరు నాగరాజు ఆరోపించారు. ఈ మేరకు ఆయన బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో క్కడా లేని విధంగా కేవలం రాయదుర్గం నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకులు, ఓ ప్రతిపక్షానికి చెందిన పత్రికా విలేకరితో కలిసి కల్తీకల్లు దందా చేయడం దేనికి నిదర్శనమో టీడీపీ నాయకులే చెప్పాలన్నారు. ఆదాయం కోసం ఎంతటి గడ్డినైనా తింటారా? ఎలాంటి అక్రమ కలయికయినా పరవాలేదా? ఆదాయమే పరమావధిగా అక్రమాలకు పాల్పడతారా? అంటూ ప్రశ్నించారు. నెలనెలా మామూళ్లు ఇస్తే ఏ పార్టీకి చెందిన వారైనా కల్తీకల్లు దందాలు చేయవచ్చా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. రాయదుర్గం నియోజకవర్గంలో అసలు ఈత, తాటి చెట్లు లేకపోయినా 20 వేల లీటర్లకు పైగా కల్లు అమ్మకాలకు ఎక్సైజ్ అధికారులు ఎలా అనుమతులు ఇచ్చారని ప్రశ్నించారు. అందులోను ఎవరిపేరుతో అనుమతులు ఇచ్చారు? రవాణా చేయడానికి ఎవరికి అనుమతులు ఇచ్చారో ప్రజలకు తెలియజేయాలన్నారు? ఈ దందా అంతా గూడుపుఠాణి అని ఆయన విమర్శించారు. ఈ కల్తీకల్లు వల్ల సరిహద్దున ఉన్న ఎంతో మంది



కర్నాటక యువత, కార్మీకులు మృత్యువాత పడ్డారని, దాంతో ఎంతో మంది యుక్తవయస్సులైన మహిళలు వితంతువులై, దుర్భరమైన జీవితం గడుపుతున్నారని , సరిహద్దున ఉన్న కర్నాటకలోని బళ్లారి జిల్లా సండూరు ఎమ్మెల్యే ఈ. అన్నపూర్ణ స్వయాన కర్నాటక అసెంబ్లీలో ప్రస్తావించినా, రాయదుర్గం ఎక్సైజ్ అధికారుల్లో చలనం రాకపోవడం సిగ్గుచేటన్నారు. ఆమె అంతటితో ఆగకుండా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు కూడా గత ఆగస్టులో లేఖలు రాసింద న్నారు. ఈ కల్తీకల్లు పై ఈ సంవత్సర కాలంలో 75 క్రిమినల్ కేసులు నమోదైనట్లు తెలిసిందన్నారు. ఈ విషయంపై సమన్వయసమావేశంలో కర్నాటక ఎక్సైజ్ అధికారులు రాయదుర్గం ఎక్సైజ్ అధికారులకు చెప్పినా నియంత్రించాల్సింది, పోయి మరింత విచ్చలవిడి చేశారని ధ్వజమెత్తారు. ఇది దేనికి సంకేతమని, ఎక్సైజ్ అధికారులు ప్రజల ప్రాణాలు కాపడకుండా, కల్తీకల్లు వ్యాపారులకు వత్తాసు పలకడం నీచాతినీచం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కల్తీకల్లు దందాపై మేము కూడా స్వయంగా ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామని ఆయన తెలియజేశారు. కల్తీకల్లు నియంత్రించకపోతే బహుజన సమాజ్ పార్టీ ఉద్యమిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళాయప్ప, అడ్వైజరీ కమిటీ సభ్యులు హరిప్రసాద్, అనంతపురం, శింగనమల నియోజకవర్గాల అధ్యక్షులు నాగేంద్ర, శివశంకర్ తో పాటు రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య తీర్చిన కృష్ణార్జునులు



రాయదుర్గం, మేజర్ న్యూస్: తమను ప్రజాప్రతినిధులుగా ఎన్నుకున్న ప్రజలకు తాగునీటి సమస్య రాకూడదని భావించి కృష్ణార్జునులుగా పిలువబడే కళ్యం సురేష్, కళ్యం నాగరాజు కొత్తగా బోర్లు వేయించి తాగు నీటి సమస్యను తీర్చారు. వివరాల మేరకు డి.హీరేహాళ్ మండలం కళ్యం గ్రామానికి చెందిన ఎంపీటీసీ అనిత సురేష్ (కళ్యం సురేష్), సర్పంచ్ పుష్పావతి నాగరాజ్ ( కళ్యం నాగరాజు) లు ఆ గ్రామంలో కృష్ణార్జునులుగా పిలువబడుతున్నారు. వీరిరువురు గత ఐదేళ్ల నుండి గ్రామాభివృద్ధికి తమవంతుగా కృషి చేస్తున్నారు. రానున్న ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామంలో రెండు బోర్లు వేయించారు. వాటిలో నీరు పుష్కలంగా పడడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు. పాత శివాలయానికి వెళ్లే భక్తులకు నీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని భావించిన వారు శివాలయం తో కూడా బోరు వేయించారు. శివాలయంతో పాటు గ్రామంలో బోరు వేయించి ముందుగానే తాగునీటి సమమస్యకు చెక్ పెట్టిన సురేష్ మరియు నాగరాజులను గ్రామస్తులు ప్రశంసించారు.

## పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలిపిన పత్తి చంద్రశేఖర్



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన కళ్యాణం శివ శ్రీనివాసరావు ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధి.. అభివృద్ధి పట్ల అభిలాష కలిగిన కళ్యాణం శివ శ్రీనివాసరావు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మరింత అభివృద్ధి దిశగా దూసుకెళ్తుందని పత్తి చంద్రశేఖర్ అభిప్రాయపడ్డారు. ప్రతిష్టాత్మక కార్పొరేషన్ కి చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించే అవకాశం రావడం అభినందనీయమన్నారు.



## హిందూపురం లోనే ఆర్టీవో ఎఫ్సి పాసింగ్ కొనసాగించాలని ఏఐటీయూసీ డిమాండ్.

హిందూపురం టౌన్ మేజర్ న్యూస్: హహిందూపురం తాలూకా ఆటో యూనియన్ సమావేశం పట్టణంలోని ఎంజీఎం గ్రౌండ్ మైదానం నందు ఆటో యూనియన్ తాలుకా కార్యదర్శి నౌషాద్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు బండి ఆనంద్ రాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ జిల్లా కోశాధికారి బాబు, తాలూకా కార్యదర్శి మారుతి రెడ్డి హాజరు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని ఆటోనగర్ వద్ద ఉన్న ఆర్టీవో ఆఫీస్ నందే ఎఫ్ సి పాసింగ్ కొనసాగించాలని ఆటో యూనియన్ సమావేశంలో తీర్మానించడం జరిగిందన్నారు. ఇందుకోసం 23వ తేదీ మంగళవారం హిందూపురం పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ఏఐటీయూసీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆర్టీవో ఎఫ్సి పాసింగ్ హిందూపురం లోనే కొనసాగాలని ర్యాలీ నిర్వహించి ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. గత ఆరు నెల కిందట హిందూపురం నుండి ఎఫ్ సి పాసింగ్ పుట్టపర్తికి తరలించారని, చుట్టుపక్కల ఎన్నో ప్రాంతాలకు యప్పీ రెన్యువల్ సమస్యలను ఈ ప్రాంత వాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న ఆర్టీవో కార్యాలయం పుట్టపర్తికి ఎఫ్ సి పాసింగ్ తరలించడం సరైనది కాదని ఇక్కడే కొనసాగాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఆటో యూనియన్ తాలూకా అధ్యక్షుడు సమీవుల్లా, ఉపాధ్యక్షులు అన్వర్, షబ్బీర్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి జియా, సహాయ కార్యదర్శులు అశ్వత్థ, రఫీక్, రహతుల్లా, కమిటీ సభ్యులు అంజి, రాఘవేంద్ర, నరసింహామూర్తి, అల్లబకాష్, తదితరులు పాల్గొన్నారు.95...పెన్షన్ ఎవరో పెట్టే బిక్ష కాదు..ఉద్యోగి హక్కు..-అఖిల భారత రిటైర్డ్ రైల్వేమెన్స్ ఫెడరేషన్...గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కు అని, ఎవరో పెట్టే బిక్ష కాదు అని వక్తలు అన్నారు. జాతీయ పెన్షనర్ల 43వ దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక అఖిల భారత రిటైర్డ్ రైల్వేమెన్స్ ఫెడరేషన్ భవనంలో నిరసన దినాన్ని పాటించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో డివిజనల్ అధ్యక్షా,కార్యదర్శులు జయంత్ కుమార్, డాక్టర్. వి. సుంకప్ప, కోశాధికారి డాక్టర్.జీ.వీరన్న తదితరులు మాట్లాడారు. పెన్షన్ నిబంధనల ధృవీకరణ చట్టం-2025ను తక్షణం రద్దు చేయాలని, కేంద్ర 8వ వేతన సవరణ సంఘం సిఫార్సులను 2026కి ముందు పదవీ విరమణ చేసిన కేంద్రప్రభుత్వ సిబ్బందికి వర్తించేలా సవరించాలని, కేంద్ర 8వ వేతన సవరణ సంఘం సిఫార్సులను 2026 జనవరి 01 నుంచి అమలు చేయాలని వారుడిమాండ్ చేశారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో పెన్షన్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగం.. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి..

### ఎపి వైయస్ఆర్ టి ఎఫ్ విజ్ఞప్తి



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్** విజయవాడ విద్యా భవన్ లో ఆంధ్రప్రదేశ్ యస్ సి ఆర్ టి డైరెక్టర్ యం. వెంకట కృష్ణారెడ్డి ని వారి ఛాంబర్ లో ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె. ఓబుళపతి కలిసి ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించారు. ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీస్ రూల్స్ ద్వారా స్కూల్ అసిస్టెంట్స్ కి జూనియర్ లెక్చరర్స్ గా పదోన్నతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఉన్న పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఉన్న మోడల్ ప్రైమరీ స్కూల్ కి నూతన డైస్ కోడ్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి కి 100 రోజులు యాక్షన్ ప్లాన్ లో రెండవ శనివారం, ఆదివారాలు సెలవు దినాలు మినహాయించాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులకు యాప్ నుంచి మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. 12 వ వేతన సవరణ కమిటీ నియమించాలని, మధ్యంతర భృతి 35 శాతం ఇవ్వాలని తదితర సమస్యలు ను వెంటనే పరిష్కరించాలని ఓబుళపతి కోరారు.

## జెమ్ పోర్టల్ పై ఉద్యోగులకు శిక్షణ



**అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 17** ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు బుధవారం జెమ్ పోర్టల్ పై ప్రత్యేకంగా శిక్షణ తరగతులను నిర్వహించారు. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు ఈ సందర్భంగా విజయవాడకు చెందిన ప్రత్యేక శిక్షకులు యశ్వంత్ ఉద్యోగులకు శిక్షణను అందించారు. ఈ సందర్భంగా జెమ్ పోర్టల్ లో నమోదు చేయాల్సిన విధానాలను తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం లో గవర్నమెంట్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్, ఆసుపత్రి సూపరింటెండ్, అడ్మినిస్ట్రేటర్, కాలేజీ మరియు ఆసుపత్రి ఏడి మరియు కాలేజీ ఏవో మరియు ఆరోగ్య శాఖ మినిస్టీరియల్ సిబ్బంది హాజరైనారు.

## ల్యాబ్ టెక్నీషియన్ల సమస్యలు పరిష్కరించండి



**అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 17** ఏపీ మెడికల్ లేబరేటరీ టెక్నీషియన్స్ అసోసియేషన్ అనంతపురం జిల్లా పక్షాన జిల్లా అధ్యక్షులు పి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అనంతపురం ఇటీవలే పదవీ బాధ్యతలు చేపట్టినటువంటి ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ మల్లేశ్వరి ని మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలపడం అయినది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్స్ ఎదుర్కొంటున్నటువంటి ప్రధాన సమస్యలను వారి దృష్టికి తీసుకోవడం జరిగినది. ప్రధానంగా ఆసుపత్రిలో ఉన్నటువంటి పేతాలజీ బయో కెమిస్ట్రీ మరియు అన్ని వార్డుల్లో ఉన్నటువంటి ల్యాబ్ లలో కనీస అవసరాలు అయినటువంటి ఫర్నిచర్ కూడా లేదని మరియు అడ్వాన్స్ ఎక్విప్మెంట్ సమకూర్చాలని అడగడం జరిగినది అంతేకాకుండా బయో కెమిస్ట్రీ డిపార్ట్మెంట్లో రిపేర్ కి వచ్చినటువంటి అనలైజర్స్ ను మరియు ఏసీలు చెడిపోయిన వెంటనే రిపేరు చేయటానికి తగు చర్యలు తీసుకోవాలి . ల్యాబ్ టెక్నీషియన్స్ ల్యాబ్ అటెండెన్స్ కి సంబంధించినటువంటి సెలవులు మంజూరు లో ఉన్నటువంటి ఇబ్బందులను పరిష్కరించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ సుదర్శన్ శర్మ ఉపాధ్యక్షులు రవిశంకర్ బయో కెమిస్ట్రీ నసీరా సిరా భాను సీనియర్ అనలిస్ట్ జ్యోతి, శ్రీనివాస్ రెడ్డి రాజగోపాల్,ఖాదర్ రవికిరణ్ సుమారు 30 మంది వరకు ల్యాబ్ టెక్నీషియన్స్ అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడమైనది.

## శిథిలావస్థకు చేరుకున్న వాటర్ ట్యాంకు మరమ్మతులు




**నార్పల మేజర్ న్యూస్** మండలంలోని గడ్డంనాగేపల్లి గ్రామంలో సత్యసాయి వాటర్ ట్యాంక్ గత కొన్ని రోజుల క్రితం శిథిలావస్థకు చేరుకున్నదని గ్రామ ప్రజలు గ్రామ సర్పంచ్ కి తెలియజేయగా గ్రామ సర్పంచ్ సంబంధిత అధికారులకు తెలిపారు. సంబంధిత శాఖ అధికారులు శిథిలావస్థకు చేరుకున్న సత్యసాయి వాటర్ ట్యాంక్ ను మరమ్మతులు చేపించగా గ్రామ ప్రజలు సర్పంచ్ కు సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆసుపత్రిలో మురుగునీరు

## పట్టించుకోని శానిటేషన్ వ్యవహారం



**అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 17** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పీజీ హాస్టల్ సమీపంలో మురుగునీరు పారుతున్న అధికారులు మాత్రం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. మామూళ్ల మత్తులో తోగుతున్న సంబంధిత అధికారులు శానిటేషన్ కాంట్రాక్టర్ కు తొత్తులుగా మారిపోయారని తీవ్రమైన విమర్శలు వెలువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సానిటేషన్ వ్యవహారం గబ్బు గబ్బుగా మారిన నేపథ్యంలో కనీసం పనులను చేపట్టకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని తీవ్రమైన విమర్శలు వెలువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ఎక్కడి చెత్త అక్కడ ఉండడమే కాకుండా మురుగునీరు పారుతున్న అధికారుల అవినీతి మురుగుగా మారిపోయిందంటూ విమర్శలు వెలువెత్తుతున్నాయి. పీజీ హాస్టల్ వరకు వెళ్లాలంటే ప్రతి ఒక్కరు ముక్కు మూసుకుని వెళ్లాల్సిన దౌర్భాగ్యమైన పరిస్థితి కనిపిస్తోంది.

# 18న ఖమ్మంలో సిపిఐ శత జయంతి ఉత్సవాల బహిరంగ సభకు తరలిరండి

## కరపత్రాల ఆవిష్కరణలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి పిలుపు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఈనెల 18న ఖమ్మంలో లక్షలాది మందితో నిర్వహించే సిపిఐ శత వార్షికోత్సవాల ముగింపు బహిరంగ సభకు జిల్లా వ్యాప్తంగా సిపిఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో సిపిఐ శత వార్షికోత్సవాల కరపత్రాలను ఆయన జిల్లా సహాయ కార్యదర్శులు సి. మల్లికార్జున, జి రాజారెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కోసం 1925 డిసెంబర్ 26న ఉత్తర ప్రదేశ్ లోని కాన్పూర్ లో సిపిఐ ఆవిర్భవించిందని, స్వాతంత్ర ఉద్యమంలో అనేకమంది సిపిఐ విరోచిత పోరాట చరిత్ర కలిగిందన్నారు. నేడు దేశాన్ని పాలిస్తున్న బిజెపికి దేశ స్వాతంత్ర ఉద్యమంలో ఎలాంటి పాత్ర లేదని, అయితే ఆ పార్టీ నాయకులు చరిత్రను వక్రీకరణ చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ సంస్థలను పూర్తిగా ప్రైవేటుపరం చేసేందుకు, అంబానీ అదానీలకు ప్రభుత్వ ఆస్తులను ఫ్యాక్టరీలను రకరకాల లాభాలు వస్తున్న వారికి కట్టబెట్టి వారిని కుబేరులు కుబేరులుగా చేస్తున్నారు తప్ప ఈ దేశ ప్రజలకు ఏమాత్రం మంచి చేసింది లేదన్నారు. బిజెపి అధికారంలోకొస్తే దేశంలో ఉన్న నల్ల డబ్బును వెలికి తీసి ప్రతి ఒకరికి రూ. 15 లక్షల రూపాయలు వేస్తానని మాట ఇచ్చిన నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చి 13 ఏళ్లు గడుస్తున్నా ఏ ఒక్క మనిషికి వేశారా అని ప్రశ్నించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికలను బిజెపి చేతుల్లో కాకోకుండా ప్రజలకు నిజాయితీగా ఎన్నికలు నిర్వహించాలని ఈవీఎంల ఎన్నికలను రద్దుచేసి బ్యాలెట్ ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాల పైన పోరాటాలకు సిద్ధం కావాలని తెలిపారు జనవరి 18న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున జన సమీకరణ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి శ్రీరాములు, కార్యదర్శి వర్గ సభ్యులు రామకృష్ణ, టి నారాయణస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేష్ గౌడ్ ,రమేష్, కుళ్లాయిస్వామి చిరంజీవి ,నగర సహాయ కార్యదర్శి కృష్ణుడు, బి కే ఎస్ మండల కార్యదర్శి బండి రామకృష్ణ, జిల్లా సమితి సభ్యులు ఏల్లుట్ల నారాయణస్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలపై తహసిల్దార్ ను కలిసిన బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్..



**కూడేరు మేజర్ న్యూస్:-**మండల వ్యాప్తంగా పలు గ్రామాల రైతు సోదరులు పలు సమస్యలపై మండల తాసిల్దార్ కార్యాలయానికి వచ్చి వారి సమస్యలు ఏ పనులు కాక రైతులు అనేక అవస్థలు పడుతున్నారని. మండల ప్రజలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని, బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ మండల తాసిల్దారును కలసి ప్రజల సమస్యలపై అధికారుల,వారి దృష్టికి తీసుకెళ్లారు. పలు గ్రామాల్లో రైతుల రెవిన్యూ అధికారుల నుండి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని. ముఖ్యముగా మండల తాసిల్దార్ కార్యాలయానికి పర్మినెంట్, తహసిల్దార్ లేక మండలం ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి తాసిల్దార్ విషయం గురించి తెలియజేస్తామని కొనకొండ్ల రాజేష్ విలేకరులకు తెలియజేశారు. సాధ్యమైనంత వరకు రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా మండల ఇన్చార్జి తాసిల్దార్ మహబూబ్ బాషా కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కిషన్ మోర్చా మండల అధ్యక్షులు కే మలోబులు, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు వెంకటేష్ నాయక్, మోటార్ మెకానిక్ రాము, బొంబాయి ఓబులేసు రైతులు అంతరంగంగరామాంజనేయులు. పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఐక్యమత్యంతో హక్కులను సాధించుకుందాం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని సోమనాథ్ నగర్ లోని బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో పెన్షనర్స్ దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ డిఎస్..నాకరా సుప్రీంకోర్టు 1982లో పెన్షనర్స్ తరఫున గెలిచిన చారిత్రాత్మక తీర్పు గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరము డిసెంబర్ 17వ తేదీ పెన్షనర్స్ దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని, అందులో భాగంగా సమావేశం నిర్వహించి, ఇటీవల మార్చి మాసంలో కేంద్ర ప్రభుత్వం పెన్షన్ రి వలిడేషన్ చట్టం ద్వారా 1982 సుప్రీమ్ కోర్ట్ లో జస్టిస్ వై. వి. చంద్రచుడ్ తీర్పు స్ఫూర్తికి వ్యతిరేకంగా చేసిన చట్టాన్ని వ్యతిరేకించడం జరిగిందన్నారు. 8 వ వేతన సంఘమ్ లో పెన్షనర్ల సమస్య ను చేర్చడం, 8 వ వేతన సిఫార్సులు 1-1-2026 నుండి అమలు పరచాలని కోరారు. డాట్ లేదా బిఎస్ఎన్ఎల్ పెన్షనర్లు కు సంబందించిన పెన్షన్ రెవిషన్ వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. 75 సంవత్సరాలు పై బడిన 14 మంది పెన్షనర్లను ఘనంగా సన్మానించారు. ఇటీవల కొచ్చిన్ లో జరిగిన అఖిలభారత సదస్సులు అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీగా ఎన్నికైన ఎం రాజశేఖర్ రెడ్డిని ఘనంగా అభినందిస్తూ సన్మానించారు. పెన్షనర్లు ఐక్యమత్యంతో పెన్షనర్ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. సమావేశంలో బ్రాంచ్ కార్యదర్శి బాల రంగయ్య, అధ్యక్షులు ఓ. బాబయ్య, జిల్లా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు విశ్వనాథ్, పద్మనాభచారి, సుభాన్, పి వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## పదోన్నతి పొందిన సిఎస్డిటి ఘన సన్మానం

**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో సిఎస్డిటిగా విధులు నిర్వ హిస్తున్న రమాదేవి ఏఎస్వోగా పదోన్నతి పొంది బదిలీపై వెళ్తుండగా బుధవారం తాహ సిల్దార్ సిబ్బంది, మండల రేషన్ డీలర్లు ఘన సన్మానం నిర్వహించారు. ఆమెకు శాలువా,పుష్పగుచ్ఛలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ రామనాథ రెడ్డి, డిప్యూటీ తాహసిల్దార్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో సివిల్ సప్లైలో సిఎస్డిటి రమాదేవి విధులు నిర్వహించిన సమయంలో ప్రజా పంపిణీ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయడంలో విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. రేషన్ సరుకుల పంపిణీలో పారదర్శకత, క్రమశిక్షణ పాటిస్తూబాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించారని కొనియాడారు. పదోన్నతితో మరింత ఉన్నత బాధ్యతలు చేపట్టనున్న రమాదేవికి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని మండల అధికారులు,సివిల్ సప్లై శాఖ సిబ్బంది, మండల రేషన్ డీలర్లు ఆకాంక్షించారు.

## వడ్డే ఓబన్న విగ్రహ ఏర్పాటుకోసం విరాళాలు ఇవ్వండి.

వడ్డే ఓబన్న విగ్రహ ప్రతిష్ట ఆశయ సాధన కమిటీ

**అమడగూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న వడ్డే ఓబన్న విగ్రహ నిర్మాణం కొరకు 565710000000231 అకౌంట్ కి విరాళాల సేకరణకు బ్యాంకులో కమిటీ సభ్యుల అందరి ఖాతా మీద చేసిన సందర్భంగా ఎవరైనా వడ్డెర కుల బాంధవులు, శ్రేయో భిలాషులు,ఆత్మీయులు విగ్రహ నిర్మాణ ప్రతిష్ట కొరకు చందాదాతలు ఉంటే పై కనబరిచిన ఆంధ్రప్రదేశ్ బ్యాంక్ నెంబర్ కు పంపాలని మండల వడ్డెర కుల స్తులు ప్రతిఒక్కరూ కోరారు. ఈ సంద ర్భంగా నూతన కమిటీని ఏర్పాటు చేశారు వడ్డే ఓబన్న ఆశయ సాధన కమిటీ గౌరవాధ్యక్షులుగా వల్లిపి అమర్నాథ్, రెడ్డివారిపల్లి అధ్యక్షునిగా ఈ. వెంకటరమణ అలియాస్ పిఆర్పి రమణ భావజాని, కొత్తపల్లి ఉపాధ్య క్షులు గుర్రంకొండ తిరుపాల్, గాజులపల్లి ప్రధాన కార్యదర్శిగా మంకముతుక టైలర్ జయరాం, తనకంటి వారిపల్లి కోశాధికారి చెర్లోపల్లి పూజారి జయచంద్ర, సహాయ కార్యదర్శి ఏ కొత్తపల్లి నాగార్జున, కమిటీ సభ్యులు టైలర్ శ్రీనివాసులు, దేరంగుల అనిల్ కుమార్, కొలిమిరాలపల్లి గుర్రంకొండ జయచంద్ర, వడ్డీ వారి పల్లె గుర్రంకొండ రవీంద్ర ,కొత్తూరు తదితర మండలం లోని వివిధ గ్రామాల వడ్డెర కులస్తులను అనేక మందిని కమిటీలో కలుపుకుం టున్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## అధైర్యపడొద్దు అండగా ఉంటాం.. కార్యకర్తకు నివాళి అర్పించిన టీడీపీనేత ధర్మతేజ్

**కుందుర్పి (మేజర్ న్యూస్) :** మండలపరిధిలోని జంబగుంపల టీడీపీ కార్యకర్త బాలరాజు(48) కర్ణాటక ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మంగళవారం మృతిచెందారు.ఆయన మృతదేహానికి నివాళులు అర్పించిన టిడిపినేత ధర్మతేజ్ మీకుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. బాలరాజు మృతి సమాచారని టీడీపీ మండలకన్వీనర్ ధనుంజయ, వెట్టి హనుమంత రాయుడు ద్వారాతెలుసుకొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు సూచనతో ధర్మతేజ్ స్థానిక టీడీపీ నాయకులతో కలసి బాలరాజు భౌతికకాయానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.అంతరం మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని,మీకు,మీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ,తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ధనుంజయ, నాయకులు రవి,పెద్దనరసింహప్ప, హనుమంతరాయుడు పలువురు టిడిపినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.









## డ్రగ్స్‌కు వ్యతిరేకంగా.. ఎన్ఆర్ఐ కళాశాల ఆధ్వర్యంలో 3కె వాక్ తాన్..

### ఛైర్మన్ వెన్నపూస విశ్వనాథ్ రెడ్డి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం శారదా నగర్ ఎన్ ఆర్ ఐ ఇంటర్నేషనల్ జూనియర్ కళాశాల వారు అనంతపురం పట్టణంలో డ్రగ్స్ కు వ్యతిరేకంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్కవర్ అనిల్, డ్రగ్స్ ఈగల్ అనంతపురం జిల్లా ఇంచార్జ్ ఎస్సై హనుమంతు, ఎన్ఆర్ఐ విద్యాసంస్థల ఛైర్మన్ వెన్నపూస విశ్వనాథ్ రెడ్డి, వైస్ ఛైర్మన్ దివ్యా రెడ్డి, ఎం.డి వెన్నపూస చంటిరెడ్డి, డైరెక్టర్ అనూషారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఛైర్మన్ వెన్నపూస విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ 3కె వాకతాన్ ద్వారా జిల్లా ప్రజలను, యువతను, విద్యార్థులను ఉత్తేజపరచడమే కాకుండా వాళ్ళలో చైతన్యం తీసుకురావడానికి కృషి చేయడమే మా విద్యాసంస్థల ధ్యేయమన్నారు. అంతే కాకుండా ఏ విద్యాసంస్థ కూడా తీసుకెళ్లని విధంగా ఎన్ఆర్ఐ విద్యాసంస్థల తరపున ఇలాంటి కార్యక్రమం చేయడం గర్వకారణంగా భావిస్తున్నామని తెలిపారు. డిస్కవర్ అనిల్ మాట్లాడుతూ.. ప్రస్థుత జిల్లా ఎస్పీ జగదీష్ డ్రగ్స్ పైన యుద్ధం ప్రకటించి ఎన్నో అవగాహన సదస్సులు, సమావేశాలు నిర్వహించి మన జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా నెలకొల్పడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని.. అదే కాకుండా ప్రతి విద్యాసంస్థ ఎన్ ఆర్ ఐ విద్యాసంస్థల మాదిరిగా ఆలోచించి ఇటువంటి బృహత్తర కార్యక్రమాలలో పాలుపంచు కోవాలని సూచించారు. పోలీస్ ఈగల్ సెల్ జిల్లా ఇంచార్జ్ హనుమంతు మాట్లాడుతూ ఐజి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఎన్నెన్నో అవగాహన కార్యక్రమాల ద్వారా డ్రగ్స్ రహిత అనంతపురం ను సాధించుకుందామని, అదే కాకుండా డ్రగ్స్ ద్వారా ఎన్నెన్నో కుటుంబాలు ఈ రోజు ఛిద్రమైనాయని అటువంటి పరిస్థితి మన జిల్లాల్లో ఇంకెవరికి రాకూడదని పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో అడ్మిన్ ప్రిన్సిపాళ్లు, వైస్ ప్రిన్సిపాళ్లు అంబికా రెడ్డి, హర్షవర్ధిని, అపర్ణ రెడ్డి, విద్యారెడ్డి, కవితా, ప్రశాంత్ నాయక్ దివ్యవాణి రెడ్డి, మల్లిక, రజిత, రామంజినా రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.





## ఎల్ ఆర్ జి విద్యాలయంలో ఘనంగా వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

**హిందూపురం మేజర్ న్యూస్:** రూరల్ మండల పరిధి కిరికిరి గ్రామపంచాయతీ లోని ఎల్ఆర్జీ విద్యాలయంలో వ్యవస్థాపక దినోత్సవాన్ని బుధవారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెనుకొండ ఉప విద్యాశాఖాధికారి (డీవైఈఓ) జాన్ రెడ్డప్ప, హిందూపురం మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) డా. గంగప్ప హాజరయ్యారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన ముఖ్య అతిథి జాన్ రెడ్డప్ప విద్యార్థులకు మార్కులు మాత్రమే ముఖ్యం కాదు, విద్య తో పాటు సేవభావం, దేశ భక్తి కలిగి ఉండాలని, భవిష్యత్తు అవసరాలకు అవసరమైన నైపున్యాలను పెంపొందించు కోవాలని సూచించారు. నాణ్యమైన విద్యను అందిస్తూ, విద్యార్థులను బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దుతున్న పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులను అభినందించారు. అదేవిధంగా ఎంఈఓ గంగప్ప మాట్లాడుతూ విద్యలో క్రమశిక్షణ, నైతిక విలువలు, సమగ్ర అభివృద్ధి ప్రాధాన్యతను వివరించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి సుధా మాట్లాడుతూ విద్యార్థులు సమాజం పట్ల అంకితభావము, విలువలు, మంచి నడవడిక అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కిరీకెర సర్పంచ్ భాగ్యమ్మ, విద్యాసంస్థల డైరెక్టర్ నిఖిల్ గోవింద రామమూర్తి , పాఠశాల సెక్రటరీ వి. బాలసుందరం ,ఎల్ ఆర్ జి విద్యాసంస్థల అకాడమీ డైరెక్టర్ ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ బ్రహ్మాచారి, విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి. సంజీవరెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## మేళాపురం సర్కిల్ నుండి సింగరెడ్డిపల్లి వరకూ

# రోడ్డు విస్తరణకు ప్రజాభిప్రాయ సమావేశం

**హిందూపురం మేజర్ న్యూస్:** స్థానిక మున్సిపాలిటీ పరిధి లోని మేళాపురం సర్కిల్ నుండి ముదిరెడ్డిపల్లి మీదుగా సింగరెడ్డిపల్లి వరకు రోడ్డు విస్తరణ చేయుటకు బుధవారం ముదిరెడ్డిపల్లి లోని బాలయోగి కళ్యాణ మండపం నందు ప్రజాభిప్రాయ సమావేశాన్ని పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేళాపురం సర్కిల్ నుండి ముదిరెడ్డిపల్లి మీదుగా సింగరెడ్డిపల్లి వరకు రోడ్డు విస్తరణ చేయుటకు ప్రజాభిప్రాయం తీసుకోవడం చాలా ప్రధానమైన అంశం అని, అందువలన ఈ సమావేశం ఏర్పాటు చేసామని, ప్రాంతాల వారిగా ఒక్కొక్కరు తమ అభిప్రాయాలను తెలియజేయాలన్నారు. అనంతరం వారి అభిప్రాయాలను సేకరించి మాస్టర్ ప్లాన్ ప్రకారం 40 అడుగులు ఉన్న రోడ్డును 80 అడుగుల వరకు రోడ్డు విస్తరణ చేయవచ్చునని, ప్రజాభిప్రాయం ఆధారం చేసుకొని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లి, వారితో చర్చించి, సరైనా నిర్ణయం తీసుకొని రోడ్డు విస్తరణ పనులు మొదలుపెడతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భారతీ, మద్దన జయరాములు, పల్లా ఆదిశేషులు, పామిశెట్టి శేఖర్, చంద్ర మోహన్, ఓ.పి.డి.ఆర్. శ్రీనివాసులు, శ్రీధర్ బాబు, మంచాల మారుతి, డిసి రఘు, పూజారి నాగన్న, పల్లా కుమార్, పల్లా చంద్ర, ఉప్పర చంద్ర, పురిడి మంజు, బుసల్లి మనోహర్, అశ్వర్త నారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సింగరెడ్డిపల్లి బాబా, ముదిరెడ్డిపల్లి గ్రామ పెద్దలు , ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆర్మీకి ఎంపికైన వారిని అభినందించి, సన్మానించిన ఎమ్మెల్యే అమిలినేని

### - దేశ సేవ కోసం పనిచేయడం చాలా గొప్ప విషయం



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :- దేశ సేవ కోసం పనిచేయాలన్న తపన, అంకితబావం మన యువతలో ఉండటం చాలా గొప్ప విషయమని ఇలాగే మన ప్రాంతంలో మరింత మంది యువత దేశ సేవకోసం ముందుకు రావాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆకాంక్షించారు.. బుధవారం ప్రజావేదికలో నూతనంగా ఆర్మీ రిక్రూట్ మెంట్ నందు కళ్యాణదుర్గం ఒంటిమిద్దిలో ఉన్న ఎస్ ఎల్ ఎన్ డిఫెన్స్ అకాడమి నుంచే 23 మంది సెలెక్ట్ అవ్వడంతో వారు ఎమ్మెల్యే ని కలిశారు..ఒక్క ఈ డిఫెన్స్ అకాడమి నుంచి ఆర్మీకి నవీన్ కుమార్, పురందర్, అజయ్, ఫణికుమార్, జగన్, చందు, విజయ్, జనార్ధన్, చిన్న రాయుడు, రమేష్, శ్రీకాంత్, సింహాద్రి, హేమంత్, వంశీ, వెంకటేషులు, రాజశేఖర్, మల్లికార్జున, మహ్మద్ బాషా, రఘు నాయక్, విష్ణు తేజ నాయక్, బాలు, గణేష్ లను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సన్మానించారు.

## చెత్తను సేకరిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం..

### టిడిపి యువ నాయకుడు యువ నాయకుడు మారుతి ప్రసాద్



**రామగిరి మేజర్ న్యూస్:** చెత్తను సేకరిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం అని రామగిరి మండల టిడిపి యువ నాయకుడు కుంటిమద్ది మారుతి ప్రసాద్ పేర్కొన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలనే ధ్యేయంతో, గ్రామంలో చెత్తను సేకరించడానికి ట్రాక్టర్ ట్రాలీలను అందజేయడం జరిగింది. అలాగే బుధవారం రామగిరి మండలం కుంటిమద్ది గ్రామంలో నారా చంద్రబాబునాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రియతమ నేత రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ సహకారంతో రామగిరి మండలం కుంటిమద్ది సచివాలయాలంలో చెత్తను సేకరించడానికి కొత్త ట్రాక్టర్ ట్రాలీకి పూజ చేసి చెత్త సేకరించడానికి ఉపయోగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ సెక్రెటరీ చంద్రకాంత్, సుద్దకుంటపల్లి కేశవ, స్టోర్ డీలర్లు రఘురాములు, ఆనంద్, బూత్ కన్వీనర్ నరేష్ సచివాలయ సిబ్బంది మరియు చెత్తను సేకరించి వారు పాల్గొనడం జరిగింది.

### స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో

## అన్నదాత ఉత్సవాలు..

### రీజినల్ మేనేజర్ రమేష్

**కూడేరు మేజర్ న్యూస్:-** కూడేరు స్టేట్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో బుధవారం ప్రజలతో రైతులతో కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ రమేష్, చీఫ్ మేనేజర్ ఆనంద్ మాట్లాడుతూ,జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా భారతీయ స్టేట్ బ్యాంకు కూడేరు బ్రాంచి వారి ఆధ్వర్యంలో కూడేరు గ్రామము నందు అన్నదాత ఉత్సవ్ కార్యక్రమం జరగడం ఎంతో సంతోషకరమైన విషయమని ఈ కార్యక్రమం లో వ్యవసాయంసంబందించిన వివిధ లోన్ సౌకర్యాల గురించి రైతులుకి వివిరించడం జరిగినది. రైతులకు పంట ఋణములు, వ్యవసాయ అనుబంధ ఋణములు, సంబందించిన మంజూరు ఉత్తర్వులు లబ్దిదారులకు రీజినల్ మేనేజర్,రమేష్ చేతులు మీదుగా అందజేయడమైనది . ఈ కార్యక్రమానికి అనంతపురం చీఫ్ మేనేజర్ ఆనంద్, కూడేరు ఎస్ బి ఐ బ్రాంచి మేనేజర్ ఈశ్వరయ్య ఫీల్డ్ ఆఫీసర్ గోపికృష్ణ , వెలుగు సిసి రమణ వివిధ గ్రామాల రైతు సోదరులు డ్వాక్రా మహిళలు బ్యాంకు సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.




## గొర్రెల కాపరులకు ప్రోత్సాహం ఇవ్వాలని ఏపీ రైతు సంఘం ప్రభుత్వానికి డిమాండ్





**పెద్దవడుగూరు మేజర్ న్యూస్** పెద్దవడుగూరు మండలం తిమ్మాపురం గ్రామంలో ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో గొర్రెల కాపురులతో కలిసి గొర్రెలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు వి.వెంకట రాముడు యాదవ్ మాట్లాడుతూమేము గొర్రె కాపురులతో కలిసి వారి జీవన విధానం పైన అడిగి తెలుసుకోవడం జరిగింది. వారు మా దృష్టికి విషయాలు తెలియ జేయడమే మంటే మేము మా పూర్వీకుల నుంచి గొర్రెలను మేపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాం కానీ రాను రాను మా జీవన పరిస్థితి అ గమ్య గోచరంగా తయారవుతున్నది ఎందుకనగా ఈ రోజు నూరు గొర్రెలు కొనుగోలు చేయాలంటే 10 నుంచి 12 లక్షల ఖర్చు అవుతుంది ఆ తర్వాత మేపు ఖర్చులు మందు ఖర్చులు అన్ని దాదాపుగా లక్ష పైగా ఖర్చు అవుతుంది వాటిలో ఆదాయం వస్తుంది అని అనుకుంటే అది కూడా రాకపోగా మధ్య మధ్యలో బొబ్బ వ్యాధి, మశూచి, గిట్ట వాపులు ,మూతి వాపులు, పుర్రు వ్యాధులు రావడం వల్ల చాలా గొర్రెలు చనిపోవడం జరుగుతున్నది బయట మందులు కొనుగోలు చేయాలంటే విపరీతమైన ధర ఉంటుంది.కానీ ప్రభుత్వం అయితే సరిగా మాకు మందులు అందించడం లేదు సకాలంలో వ్యాధులు వచ్చిన వెంటనే పశు సంవర్ధక శాఖ అధికారులు స్పందించి మాకు మందులు వ్యాక్సిన్స్ అందిస్తే కొంత ఊరట కలిగిస్తుంది లేకుంటే పూర్తిగా నష్టపోవడం జరుగుతున్నది. మరొక విషయం ఏమిటంటే గ్రామ శివారులో వర్షాకాలము మేపుకొని వేసవికాలం అంతా బళ్లారి ఆదోని ప్రాంతాలకు పోయి అక్కడ మేపులు కొనుగోలు చేసి గొర్రెలు మేపాల్సి వస్తుంది వాటి వలన అధిక ఖర్చు అవుతున్నది అందుకోసం ప్రభుత్వం మాకు ప్రోత్సాహాలు ఇవ్వాలని మా దృష్టికి తీసుకురావడము జరిగింది. అందుకోసం ఏపీ రైతు సంఘముగా డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. గొర్రెలు మేపే వారికి పచ్చిక బయలు ఏర్పాటు చేయాలి, నీటిని వాడుకోవడానికి నీటి కుంటలు కూడా ఏర్పాటు చేయాలి వర్షాకాలంలో గొర్రెలు అనేక వ్యాధులతో చని పోతున్నందున వారికి పెద్ద పెద్ద షెడ్లు ఉచితంగాఏర్పాటు చేసి గొర్రెలు కూడా 50% సబ్సిడీతో ప్రభుత్వమే వారికి అందజేయాలి మరి ముఖ్యంగా గొర్రెలన్నీటికి ఉచిత బీమా విధానాన్ని తీసుకురావాలి గొర్రెలు వ్యాధి నివారణ పడకుండా ఎప్పటికప్పుడు మందులను గొర్రె కాపురులకు అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ద్వారా ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం అని తెలియ జేసారు.ఈ కార్యక్రమంలో గొర్రెల యజమానులు రామ్ సుదర్శన్,రామదాసు ,నాగరాజు, రమేష్,బోలికోండి, చంద్రప్ప, వెంకట రాముడు, సుధాకర్, రంగనాయకులు, రామాంజని, వెంకటేశు, అనుమప్ప, బాల మద్దిలేటి, రామకృష్ణ,బాలకృష్ణ ,రంగనాయకులు, ఎమ్.బాలకృష్ణ, సురేష్ పాల్గొన్నారు.

### అంగన్వాడీ టీచర్ల కష్టాలు తీర్చేందుకే

## సెల్ఫోన్లు పంపిణీ



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం కసాపురం రోడ్డు లో ఉండేటువంటి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు బుధవారం ఏర్పాటు చేసినటువంటి మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, ఆయన సోదరుడు గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అంగన్వాడీ సూపర్వైజర్స్, టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని మొబైల్స్ ను అందించడం జరిగినదని తెలిపారు. గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే చేతుల మీదగా గుంతకల్లు నియోజకవర్గం లో మూడు మండలాలకు ఒక్కొక్క మొబైల్ ఖరీదు రూ. 14 వేలు చొప్పున 279 మొబైల్స్ ను అందించడం జరిగినదని పేర్కొన్నారు. టెక్నాలజీని దృష్టిలో పెట్టుకొని నారా చంద్రబాబు నాయుడు అంగన్వాడి సూపర్వైజర్స్ కు మరో టీచర్స్ కు మొబైల్స్ అందించడం జరిగినది అలాగే అంగడి వాడి సూపర్వైజర్స్, టీచర్స్ మాట్లాడుతూ ప్రతిరోజు మేము అంగడి వాడి కేంద్రంలో ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని మాకు సాంసంగ్ గెలాక్సీ ఖ36 5+ మొబైల్స్ అందించడం చాలా సంతోషమని అన్నారు. తెలుగుదేశం పార్టీకి మేము ఎప్పుడు అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు మండల, పట్టణ ఎన్డీఏ కూటమి నాయకులు, అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

### తపాలా జీవిత బీమా ను

## సద్వినియోగం చేసుకోండి

### జిల్లా పోస్టల్ ఎస్పీ కోనేటి అమర్నాథ్



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ప్రభుత్వ తపాలా శాఖ ప్రవేశపెట్టిన జీవిత బీమా మరియు గ్రామీణ జీవిత బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తపాల శాఖ అనంతపురం విభాగం పోస్టల్ సూపరింటెండెంట్ కోనేటి అమర్నాథ్ చెప్పారు. బుధవారం రాయదుర్గం పట్టణంలోని సంతాన వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో రాయదుర్గం సబ్ డివిజన్ తపాల శాఖ సిబ్బందితో సమావేశం జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తపాల శాఖ ప్రవేశపెట్టిన జీవిత బీమా మరియు గ్రామీణ జీవిత బీమా పథకాలు ఎంతగానో ప్రజలకు భీమా రక్షణ కల్పిస్తాయన్నారు. తక్కువ ప్రీమియం ఎక్కువ బోనస్ అందించే తపాలా బీమా పథకాలను ఉపయోగించుకుని భీమా రక్షణ పొందాలని కోరారు. భీమా సంకల్ప 2.0 ప్రచార వారోత్సవాలలో భాగంగా ఈనెల 18, 19, 20 తేదీలలో ఈ పథకాల గురించి ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన సిబ్బందిని కోరారు. పట్టభద్రులు, ఐటిఐ, డిప్లమో చేసిన వారు, ప్రభుత్వ ఉద్యోగులు ఈ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో వారు గ్రామీణ జీవిత బీమాను తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రాయదుర్గం పట్టణ వీధులలో ప్రచార కార్యక్రమాన్ని ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తపాల శాఖ రాయదుర్గం సబ్ డివిజన్ పోస్టల్ ఇన్ స్పెక్టర్ పి మహేష్, సబ్ డివిజన్ పరిధిలోని బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు, పోస్ట్ మాస్టర్లు పాల్గొన్నారు.

### సీనియర్ టిడిపి నాయకులు మృతి

## నివాళులు అర్పించిన జడ్పీటీసీ ఉమేష్



**అగళి మేజర్ న్యూస్ :** అగళి గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు మాజీ వాటర్ మాన్ బోయ వాల్మీకి అంజినప్ప అనారోగ్యం తో మృతి చెందారు. విషయాన్ని తెలుసుకొన్న జడ్పీటీసీ ఉమేష్ మృతుని ఇంటికి వెళ్లి భౌతికయానికి నివాళులు అర్పించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటామని భరోసా కల్పించి జడ్పీటీసీ ఉమేష్ ఆర్థిక సాయం అందజేశారు.



## నిరుపేదలకు గృహాలు మంజూరు చేయండి

### భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

**నార్పల మేజర్ న్యూస్** మండల పరిధిలోనిసర్వేనెంబర్ 11 లో సిపిఐ ఆధ్వర్యంలో నిరుపేదలు గుడిసెలు వేయగా నిరుపేదల గుడిసెలను నిన్నటి రోజున పోలీస్ లు, రెవిన్యూ అధికారులతో కలిసి తొలగించారు. గుడిసెలు వేసుకున్న పేదలతో కలిసి. సిపిఐ నాయకులు పెద్ద ఎత్తున తహసిల్దార్ కార్యాలయన్ని ముట్టడించారు.సిపిఐ నియోజవర్గ కార్యదర్శి టి.నారాయణస్వామి. మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అనర్హులను తొలగించి అర్హులకు గృహాలు అందించాలని అధికారులకు తెలిపినప్పటికీ సంబంధిత అధికారులు అనర్హులను తొలగించకుంటే సిపిఐ మండల కమిటీ వేసి అర్హులకు గుడిసెలు వేసే కార్యక్రమం జరుగుతుందని డిప్యూటీ తాసిల్దార్ ప్రకాష్ రావుకి వినతి పత్రం ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ.మండల కార్యదర్శి సాకే గంగాధర సహాయ కార్యదర్శి సుధాకర్ . రైతు సంఘం మండల కార్యదర్శి లలితమ్మ. వ్యవసాయ కార్మిక సంఘంమండల కార్యదర్శి పెద్దపెద్దయ్య . నాగరాజు. నారాయణప్ప .సూరి తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పేరు, నాగిరెడ్డిపల్లి లో“పొలం పిలుస్తుంది”

### మండల వ్యవసాయ అధికారి శుభకర్..

**కూడేరు మేజర్ న్యూస్:-** కూడేరు మండలపరిధిలోనిఇప్పేరు,నాగిరెడ్డిపల్లి గ్రామాల లోని రైతు సేవాకేంద్రలలోనిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రైతులకు రబీ పంట సాగు విస్తీర్ణంగురించి.తెలియచేయడం జరిగినది. కంది కొనుగోలు ఎప్పుడు చేస్తారు అని రైతులు అడగటం జరిగింది, పై విషయంపై ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని రైతులకు తెలియజేశారు. సూక్ష్మ పోషకాలు అయిన జిప్సం కూడేరు గోడౌన్ లో రైతులకు అందుబాటులో ఉంది అని



కావలసిన రైతులు కూడేరు రైతు సేవ కేంద్రం లో సంప్రదించవలసిందిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శుభకర్ వ్యవసాయవిస్తరణఅధికారులు రాజకుమార్,నరేష్ కుమార్ గ్రామ రైతులు పాల్గొన్నారు..

## జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో

# మెగా బ్లడ్ క్యాంప్..

### ముఖ్య అతిథిగా హాజరైన వీసీ ఆచార్య హెచ్. సుదర్శన్ రావు..

### రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణయ్య..

### 220 మంది విద్యార్థులు రక్తదానం..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ విభాగం జాతీయ సేవ పథకం 2, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి సంయుక్తంగా మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, విచ్చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ రక్తదానం అనేది ప్రాణ దానంతో సమానం, ప్రతి రోజు ఎక్కడో ఒక చోట ఎవరికొకరికి రక్తం అవసరమవుతుందని, అందుకుగాను స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తం ఇస్తే అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రక్తం మనకు ప్రకృతి ప్రసాదించిన అత్యంత విలువైన బహుమతి కనుక విద్యార్థులు ప్రజలలోని మూఢ నమ్మకాలను పారద్రోలి రక్తదానం పట్ల అవగాహన పెంచాలని తెలిపారు. ప్రతీ ఒక్కరు రక్తదానం చేయడం అనేది సామాజిక బాధ్యతగా గుర్తించుకొని ప్రతి మూడు నెలలకోసారి రక్తదానం చేయాలని తెలిపారు. గౌరవ అతిథి రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య మాట్లాడుతూ.. ఒకప్పుడు అనంతపురము రక్త పాతానికి చిరునామాగా ఉండేదని, ఇప్పుడు రక్త దానానికి చిరునామాగా నిలిచిందని తెలిపారు. రక్తదానం అనేది అత్యంత గొప్ప సేవగా పేర్కొన్నారు. విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అభిప్రాయపడ్డారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్త దానం చేయవచ్చునని, అలా చేయటం వలన ఆరోగ్యంగా, ఉల్లాసంగా,



ఉత్సాహంగా ఉంటామని, రక్తదానం చేయటం వలన ఆరోగ్యం చెడిపోదని, ఆకుకూరలు, పండ్లు ఎక్కువగా తినటం వలన శరీరంలో రక్తం బాగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నా రెడ్డి మాట్లాడుతూ.. రక్తం అనేది కృత్రిమంగా తయారు చేయలేమని అందుకోసం రక్తదానానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, రక్తదానం మహాదానం అని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పేర్కొన్నారు . మెకానికల్ విభాగం హెచ్ ఓ డి, ఎన్ ఎస్ ఎస్ యూనిట్-2 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కళ్యాణి రాధా మాట్లాడుతూ.. ప్రతి రెండు సెకెండ్లు ఒకరికి రక్తం అవసరం పడుతుందని, రక్తం మనకు ప్రకృతి ప్రసాదించిన వరమని కనుక విద్యార్థులు ప్రతి ఒక్కరిలో రక్తదానం గురించి అవగాహన పెంచాలని, యువత ముఖ్యంగా విద్యార్థులు రక్తదానంలో పాల్గొని ఒక ప్రాణాన్ని కాపాడుటలో భాగం కావాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు డాక్టర్ కళ్యాణి రాధ గారి అద్వర్యంలో నిర్వహించారు. ఇంత గొప్ప మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు ను జరిపి దానిని విజయవంతం చేసిన మెకానికల్ హెచ్ ఓ డి డాక్టర్ కళ్యాణి రాధ ని ఉపకులపతి, రిజిస్ట్రార్, కళాశాల ప్రిన్సిపాల్ అభినందిస్తూ ముందు ముందు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులలో చైతన్యం తేవాలని కోరారు. ఇలాంటి సేవ కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో సేవాభావం పెంపొందుతుందని, రక్త దానం కేవలం ప్రాణాలు కాపాడడమే కాకుండా మానవత విలువలు సైతం కాపాడుతుందని తెలిపారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేసి మానవ సేవలో తమ బాధ్యతను చాటుకున్నారు. కళాశాల అన్ని విభాగాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషం. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఎన్ ఎస్ ఎస్ సభ్యులు, వైద్య బృందం, స్వచ్ఛంద సేవకులు కృషి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్స్ ఇస్తూ వారికీ అందరు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ ప్రసాద్, వైస్ చైర్మెన్, డాక్టర్ పి. రమేష్ నారాయణ, రిటైర్డ్ ప్రిన్సిపాల్, ఎస్. రమేష్ పౌండర్ ప్రెసిడెంట్ ఎస్ ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటి, 54వ బలోద్ డొనర్, యూనివర్సిటీ డైరెక్టర్లు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్, అన్ని విభాగాల హెచ్ ఓ డి లు, భోధన, భోధనేతర సిబ్బంది, అన్ని విభాగాల నుండి పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## విద్యుత్ షాక్ సర్క్యూట్ తో ఆస్తి నష్టం

**పెద్దవడుగూరు మేజర్ న్యూస్** మండలంలోని వీరేపల్లి గ్రామానికి చెందిన రామాంజనేయులు ఇంటిలో బుధవారం విద్యుత్ షాక్ తో ఇల్లు దగ్ధం అయ్యింది ఇంటిలో భార్యాభర్తలు పొలానికి వెళ్ళగా ఒక్కసారిగా విద్యుత్ షాక్ సర్క్యూట్ జరిగి మంటలు వ్యాపించాయి గ్రామస్తులు కనుగొని మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు ముందుగా విద్యుత్



సరఫరా నిలిపివేసి మండలం ఆర్పేశారు ఇంటిలో ఉన్న విలువైన వస్తువులతో పాటు 20000 వేలు కాళీ బూడిదయింది. బాధితుడు పోలీసులకు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు సుమారు మూడు లక్షల దాకా నష్టం వాటిలినట్లు బాధితుడు తెలిపారు.

## పూజారికి న్యాయం జరిగేంత వరకు

# వైసిపి అండగా నిలుస్తుంది

### వైసిపి నాయకులు

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని రామాలయంలో వైసిపి నాయకులు మీడియా సమావేశం ఎర్పాటు చేశారు.ఈ సమావేశంలో వైసిపి మండల కన్వీనర్ పూల ప్రసాద్ ,జిల్లా అధికార ప్రతినిధి ఎన్వీ నారాయణ,జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్,నాయకులు జెల్లి శ్రీనివాస్ యాదవ్ , దుద్దకుంట భాస్కర్ రెడ్డి,కొప్పెర్ల నాగవర్ధన్ రెడ్డి,లగిశెట్టి రాజు,జక్కల భాస్కర్ యాదవ్ ,భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి,బోయ వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శింగనమల మండల కేంద్రంలోని శ్రీదుర్గాంజనేయ స్వామి దేవాలయ పూజారి రమణచారి అనే బ్రాహ్మణుడిపై టీడీపీ నాయకులు భౌతిక దాడికి పాల్పడ్డారని గుర్తు చేశారు. మట్టి మాఫియా,ఇసుక మాఫియా కార్యకలాపాలు చేసే వారు కూడా ఆరోపణలు చేయడం తగదని వారు ఎద్దేవా చేశారు. పూజారిపై భౌతిక దాడికి యత్నించింది టీడీపీ నాయకులేనని గుర్తు చేశారు.గుడిలో మొదటిగా రాజకీయాలు చేసింది అధికార పార్టీ టీడీపీనేనని తీవ్ర విమర్శలు గుప్పించారు.శ్రీ దుర్గా ఆంజనేయ స్వామి దేవాలయంలో టీడీపీ నాయకులు చేసిన ఆరోపణలను వారు తీవ్రంగా ఖండించారు.గత కొన్ని నెలలుగా పూజారి రమణాచారిపై టీడీపీ నాయకులు భౌతిక దాడికి పాల్పడ్డారని గుర్తు చేశారు.పూజారిని ఆలయంలో పూజలు చేయకుండా అడ్డుకోవడమే కాకుండా భౌతిక దాడికి కూడా యత్నించారని ఆరోపించారు.చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పూజారిపై దాడి యత్నం చేసిన టీడీపీ నాయకులు చరిత్రహీనులుగా మిగిలిపోతారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.న్యాయం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఫుట్‌పాత్‌పై రెండు రోజులుగా పూజారి నిరాహార



దీక్ష కొనసాగించినట్లు తెలిపారు.అర్చకుడికి అండగా వైసిపి మాత్రమే నిలిచిందని స్పష్టం చేశారు.అధికార పార్టీ చేసిన భాగోతాన్ని రాష్ట్రం మొత్తం చూసిందని తెలిపారు.పూజారికి వైసిపి మద్దతు ఇవ్వడాన్ని జీర్ణించుకోలేక కొందరు మట్టి మాఫియా నేతలు గుడిపై రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.శ్రీ దుర్గా ఆంజనేయ స్వామి పూజారి రమణాచారికి న్యాయం జరిగే వరకూ వైసిపి అండగా ఉంటుందని భరోసాను కల్పించారు.కూటమి ప్రభుత్వం నిజంగా ఆలయ అభివృద్ది చేయాలనుకుంటే ఆ పూజారి ఎమి అడ్డమో బహిరంగంగా తెలపాలని ప్రశ్నించారు.అసలు శ్రీ దుర్గాంజనేయ స్వామి దేవాలయానికి పరాయి వ్యక్తులు వచ్చి బిగాలు వేసేంత దౌర్భాగ్యం కల్పించింది టిడిపి నాయకులు కాదా అని వారు ప్రశ్నించారు.గత దశాబ్దాల కాలం నుంచి పూజలు చేస్తున్న వారిని తరిమేయాలను కోవడం అంత దురదృష్టకర విషయం వేరోకటి లేదని తెలియజేశారు.



## అయ్యప్ప స్వామి ప్రతిమను బహూకరించిన జడ్పీటీసీ ఉమేష్

**అగళి మేజర్ న్యూస్ :** మండలకేంద్రంలో ని అయ్యప్ప స్వామి మాలధరించిన స్వాములకు బుధవారం జడ్పీటీసీ ఉమేష్ అయ్యప్ప స్వామి ప్రతిమ ను బహూకరించారు. అయ్యప్ప మాలధరించిన స్వాములకు రోజు పూజలు చేసుకోవడానికి వీలుగా ప్రతిమ ను జడ్పీటీసీ ఉమేష్ బహూకరించడం తో అయ్యప్ప మాలధరించిన స్వాములు అయన ను అభినందించారు. జడ్పీటీసీ ఉమేష్ కు అయ్యప్ప స్వామి పై ఉన్న భక్తికి నిదర్శనమన్నారు. ఈకార్యక్రమంలో క్లస్టర్ కో కన్వీనర్ శివన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సంతాపం తెలిపిన వేణు రెడ్డి



**లేపాక్షి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోగల నాయన పల్లి గ్రామంలో వైసిపి నాయకుడు తిప్పన్న తండ్రి అనారోగ్యంతో బుధవారం నాడు మృతి చెందారు ఈ విషయాన్ని తెలుసుకున్న హిందూపురం వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త భర్త వేణు రెడ్డి నాయన పల్లి గ్రామానికి చేరుకొని తిప్పన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసి పరామర్శించారు , ఈ కార్యక్రమంలో కన్వీనర్ నిసార్, వైస్ ఎంపీపీ అంజినరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, రమేష్ రెడ్డి, బైరాపురం రవీంద్రారెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, శేషాద్రి రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఇతర నాయకులు పాల్గొనడం జరిగింది.

## గ్రామసభ ను విజయవంతం చేయండి

### పంచాయతీ కార్యదర్శి అమరేష్



**గుడిబండ మేజర్ న్యూస్:** ముత్తకూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి అమరేష్, సర్పంచ్ జగదాంబ కృష్ణప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం ఉదయం 10 గంటలకు గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు ఎంపిటిసి సభ్యులు అధిక సంఖ్యలో గ్రామ పంచాయతీ లో ప్రజలు పాల్గొని గ్రామసభను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## మండల కన్వీనర్‌గా రెండోసారి రెడ్డి శేఖర్ రెడ్డి నియామకం



**తనకల్లు, మేజర్ న్యూస్ :**తనకల్లు మండలంలో తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న తొట్లి రెడ్డిశేఖర్ రెడ్డిని మండల కన్వీనర్‌గా రెండోసారి నియమించడంపై పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.ఈ బాధ్యతలను అప్పగించిన కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కి సహకారం అందించిన నాయకులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండల వ్యాప్తంగా గ్రామ కమిటీలను బలోపేతం చేస్తూ పార్టీ కార్య క్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషించినట్లు నాయకులు పేర్కొన్నారు.గ్రామస్థాయి నుంచి మండలస్థాయి వరకు పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ, ఇటీవల గ్రామ కమిటీ సమావేశాల్లో చురుకుగా పాల్గొని మంచి పేరు సంపాదించుకున్నారు. ఈ క్రమంలో నిర్వహించిన కమిటీ సమావేశంలో కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ చేతుల మీదుగా ఆయనకు సత్కారం కూడా జరిగింది.ఇలాంటి అనుభవం, కృషి కలిగిన వ్యక్తికి మరోసారి బాధ్యతలు అప్పగించడం ద్వారా పార్టీ మరింత బలోపేతం అవుతుందని, అలాగే మండల ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా సమర్థవంతంగా పనిచేస్తారని పలువురు అభిప్రాయ పడ్డారు. భవిష్యత్తులోనూ పార్టీ ఆదేశాలకు అనుగుణంగా పని చేస్తూ తెలుగుదేశం పార్టీని మండలంలో మరింత ముందుకు తీసుకెళ్లాలని నాయకులు ఆకాంక్షించారు.

### ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు

# బిజెపి ప్రభుత్వం కుట్ర

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి.. చట్ట సవరణ ద్వారా నిర్వీరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పూనుకుందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప విమర్శించారు. బుధవారం నగరంలోని స్థానిక డ్వామా కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 2005లో తెచ్చిన మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు వికసిత్భారత్ గ్యారంటీ రోజ్గార్ అభిజిత్ మిషన్ గ్రామ్మి పేరుతో పథకంగా మారుస్తోందని, మహాత్మా గాంధీ పేరును పూర్తిగా తొలగించి పూజ్య బాపూ గా మార్చడం గాంధీజీ ని అవమానకరమన్నారు. ఈ సవరణ బిల్లు గ్రామీణ పేదల జీవనాధారమైన ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా ఉందనీ, 100 రోజుల ఉపాధి హామీకి భరోసా లేకుండా చేయడం కాకుండా కేంద్రం నుండి ఇవ్వాల్సిన నిధులలో కోతలు పెట్టుతూ రాష్ట్రాలకు భారంగా మారుతుంది. పనుల మంజూరులో ఆలస్యాలు, కూలీలకు వేతనాలు చెల్లింపులో నిర్లక్ష్యం, వంటి అంశాలు ఇప్పటికే ఉపాధి కార్మికులను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాయనీ విమర్శించారు. ఈ పరిస్థితుల్లో మరిన్ని సవరణల పేరుతో చట్టాన్ని నిర్వీర్యం చేయడం ప్రజలపై దాడి చేయడమే అని అన్నారు. ఉపాధి హామీ చట్టం దానం కాదు అది పేదల హక్కు గ్రామీణ నిరుద్యోగాన్ని తగ్గించడంలో వలసలను అడ్డుకోవడంలో ఈ చట్టం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. నగర ప్రధాన కార్యదర్శి రామి రెడ్డి మాట్లాడుతూ.. ఈ చట్ట సవరణలు అనేవి రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే పని , ప్రజలకు అన్యాయమే కానీ హితం చేసే పని కాదనీ తెలిపారు.ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించాలనీ,ప్రతి కుటుంబానికి కనీసం 200 రోజులు పని హామీ కల్పించాలన్నారు. కూలీలకు తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించాలనీ,ఉపాధి పనులకు తగిన నిధులు కేటాయించాలనీ,పనుల మంజూరు వేతన చెల్లింపులో ఉన్న ఆలస్యాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల రంగయ్య ఆర్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ముత్తుజ, ప్రకాష్ రెడ్డి , వలి , ఇర్ఫాన్, గోపాల్, లక్ష్మీ నరసమ్మ, ఐద్వా నగర కార్యదర్శి అశ్విని తదితరులు పాల్గొన్నారు.





### ఎలక్ట్రానిక్ తూకాలకు

# ముద్ర వేయించుకోండి

### లీగల్ మెట్రాలజీ చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడును

**పెద్దవడుగూరు మేజర్ న్యూస్ :** మండలంలోని పలు వస్తు విక్రయ వ్యాపారస్తులు ఎలక్ట్రానిక్ తూకాలకు ముద్ర వేయించుకోవాలని సంబంధిత అధికారి వైజి ఇన్స్పెక్టర్ శంకర్ తెలిపారు బుధవారం మండల కేంద్రంలోని గంగమ్మ దేవాలయం ఆవరణంలో ఎలక్ట్రానిక్ తూకాల మిషన్లకు ముద్ర వేసే కార్యక్రమాన్ని చేపట్టారు మండలంలో 82 ఎలక్ట్రానిక్ పరికరాలు ముద్ర వెయ్యడం జరిగిందన్నారు ప్రతి వ్యాపారస్తుడు తప్పనిసరిగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వినియోగదారులకు విక్రయించాలని వారికి సూచించారు రైతులు పండించిన పంటలో విక్రయించే సమయంలో ఎలక్ట్రానిక్ పరికరాలు సరిగా ఉన్నాయో లేదో చూసుకుని వారికి విక్రయించాలన్నారు వీటిపై ఏదైనా సందేహాలు ఉంటే సంబంధిత అధికారికి ఇన్స్పెక్టర్ వైజి శంకర్ సమాచారం 9398136961 అందించాలన్నారు కార్యక్రమంలో పాల్గొన్నవారు ఇన్స్పెక్టర్ వై జి శంకర్ రమేష్ ప్రకాష్ షంషేర్ తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో ముద్దాయిలు అరెస్ట్..

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం రూరల్ పరిధిలోని ఎర్రంపల్లి గ్రామంలో ముద్దాయిలు ఇంటిదగ్గర అదుపులో తీసుకున్నట్లు సీఐ హరినాథ్ తెలిపారు. సీఐ హరినాథ్ వివరాలు ఇలా ఉన్నాయి... జిల్లా ఎస్పీ జగదీష్, డి.ఎస్.పి రవిబాబు ఆదేశాల మేరకు ఎర్రంపల్లి గ్రామంలో ఇద్దరు ముద్దాయిలను తమ ఇంటి వద్ద అదుపులో తీసుకున్నామని, మృతుడు హనుమంతరాయ, రాంపురం గ్రామం కోసకోట పాగోడ తాలూకా తుంకూర్ జిల్లా కర్ణాటక రాష్ట్రం అతను ఎర్రంపల్లి గ్రామస్తురాలు అయిన మాల హంపమ్మ కూతురు చంద్రకళతో పరిచయం ఏర్పడి చనువుగా ఉండడం వలన హనుమంతరాయను మాల మహేష్,అతని తల్లి అంపమ్మ హనుమంతరాయన్ను మందిలించి కాళ్లు చేతులు కట్టి తలకు కొట్టడంతో తీవ్ర గాయాలయి హోస్పేట నందు 8 11 2020 తేదీన ఉదయం చనిపోయినాడు అని సిఐ హరినాథ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేసి అదుపులో తీసుకున్నట్లు సీఐ హరినాథ్ తెలిపారు.

### ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో

# అన్న ప్రసాదం వితరణ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం హెచ్ ఎల్ సి కెనాల్ వద్ద వెలసిన ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురు స్వామి లింగమయ్య ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మాలాదారులకు, భక్తులకు భారీ సంఖ్యలో అన్నప్రసాద వితరణ గావించారు. అయ్యప్ప స్వామి వారి కృప, ఆశీర్వాదం భక్తులు, మాలాదారులపై ఎల్లప్పుడూ ఉండాలని గురు స్వామి లింగమయ్య ప్రార్థించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, మాలాదారులు, ప్రజలు పాల్గొన్నారు.